# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 347, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -20 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## మే 1 నుంచి టోల్ ప్లాజా కొత్త రూల్స్




న్యూఢిల్లీ : భారత రవాణా రంగంలో మరో ముఖ్యమైన మార్పు రాబోతున్నది. భారత్ లో శాటిలైట్ ఆధారిత టోల్ సిస్టమ్ అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ విధానం ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల వద్ద ఆగకుండా, వాహనం కదులుతున్నప్పుడే టోల్ రుసుమును వసూలు చేసేందుకు ఉపయోగపడుతుంది.

## యుద్ధం ముగించకపోతే అమెరికా మారే దారి

ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే యుక్రెయిన్‌పై అమెరికా దారి మళ్లింపు.




న్యూఢిల్లీ : రష్యా యుద్ధానికి ముగింపు తెచ్చేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నా లకు ఇక సమయం తక్కువగా మిగిలిందని, త్వరలోనే తమ దారి తాము చూసు కుంటామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. శుక్రవారం యూరోపియన్, ఉక్రెయిన్ నేతలతో జరిగిన సమావేశం మిగతా..2లో

## బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్యపై తీవ్రంగా స్పందించిన భారత్




దివాజ్‌పుర్‌కు చెందిన భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య

ఈ హత్య తమను ఎంతగానో కలిచివేసిందన్న భారత్

మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందన్న భారత్




## కెనడాలో గ్యాంగ్ వార్.. బుల్లెట్ తగిలి భారత విద్యార్థిని మృతి

- హామిల్టన్ లో పరస్పరం కాల్పులు జరుపుకున్న వాహనదారులు
- బుల్లెట్ మిస్ ఫైర్.. బస్టాప్ లో వెయిట్ చేస్తున్న యువతికి గాయాలు
- ఆసుపత్రికి తరలించే లోపే చనిపోయిన యువతి
- కుటుంబానికి అండగా ఉంటామని భారత కాన్సులేట్ వెల్లడి

# విశాఖ మేయర్ పీఠం కూటమి కైవసం

జీవీఎంసీ వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారిపై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది

### వైసీపీకి భారీ షాక్...

మేయర్ పై పెట్టిన అవిశ్వాసంలో కూటమి ఘన విజయం

మేయర్ పదవిని కోల్పోయిన వైసీపీ

జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతల సంబరాలు

ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది

మరోవైపు.. ప్రతిపక్ష వైసీపీ సభ్యులు కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు




అమరావతి : వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ను వైసీపీ కోల్పోయింది. జీవీఎంసీ వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారిపై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. విశాఖ మేయర్ పీఠం కూటమి వశమయింది. ఈ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్, కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభమయింది. ఇప్పటికే వైసీపీ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా మిగతా..2లో

## కీలక నిర్ణయాలకు సిద్ధమైన జగన్ - 22, 23 తేదీల్లో ప్రకటనలు..!




- సొంత పార్టీ నేతలకు భవిష్యత్ రాజకీయంపై దిశానిర్దేశం చేసేందుకు జగన్ సిద్ధమవుతున్నారు.
- ఇందుకోసం రెండు కీలక భేటీలు నిర్వహించబోతున్నారు

అమరావతి : ఏపీలో గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓటమిపాలైన తర్వాత భవిష్యత్ రాజకీయంపై జగన్ పూర్తిస్థాయిలో మేథోమథనం చేయలేదు. అదే సమయంలో కూటమి సర్కార్ పాత కేసులతో వైసీపీ నేతల్ని తరుముతుతోంది. అటు కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కు అండగా నిలవాలా మిగతా..2లో




## జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్..!

అమరావతి : : కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయి.. జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం అన్నారు ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత.. గుంటూరు రేంజ్ పరిధిలో మిగతా..2లో

## కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిల!

- కర్ణాటక నుంచి కాంగ్రెస్ తరపున ఆమెను రాజ్యసభకు పంపాలని ఆ పార్టీ హైకమాండ్ డిసైడ్ ..?
- గత సార్వత్రిక ఎన్నికల ముందు తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసినప్పుడే షర్మిలను రాజ్యసభకు పంపుతామని ఆ పార్టీ పెద్దలు హామీ..?
- షర్మిలను రాజ్యసభకు పంపడం ద్వారా ఏపీలోని పాత కాంగ్రెస్ శ్రేణులకు నమ్మకం కలిగించాలని కాంగ్రెస్ భావిస్తోంది



అమరావతి : ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు త్వరలో పదవీయోగం పట్టనుందని ప్రచారం జరుగుతోంది. కర్ణాటక నుంచి కాంగ్రెస్ తరపున ఆమెను రాజ్యసభకు పంపాలని ఆ పార్టీ హైకమాండ్ డిసైడ్ అయినట్లు చెబు తున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీని విస్తరించడంతోపాటు కర్ణాటకలోనూ మిగతా..2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేడర్ కు కేటీఆర్ కీలక పిలుపు..!!

- ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేడర్ కు కేటీఆర్ కీలక పిలుపు..!!
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ కోసం గ్రేటర్ పరిధిలోని ప్రతీ కాలనీ నుంచి కేడర్ కదలాలి



- రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారు

హైదరాబాద్ : ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేటీఆర్ కీలక ప్రకటన చేసారు కేడర్ కు స్పష్టత ఇచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి దిశా నిర్దేశం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ తీరును తప్పు బట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి పనులతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అసహ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు మిగతా..2లో

## మోదీ ప్రతిపాదనకు ఒప్పుకొన్న మస్క్- గేమ్ ఛేంజ్



న్యూఢిల్లీ : ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ అధినేత, అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ చీఫ్ ఎలాన్ మస్క్.. భారత్‌లో అడుగుపెట్టబోతున్నారు.కేంద్ర ప్రభుత్వం ఆయనకు రెడ్ కార్పెట్ స్వాగతం పలకడం ఖాయంగా కనిపిస్తోంది. కీలక రంగాల్లో ఆయన భాగస్వామ్యాన్ని కేంద్రం కోరుకుంటోండటమే దీనికి ప్రధాన కారణం.ఈ విషయంపై ఎలాన్ మస్క్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా మాట్లాడారు.

# మీ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోండి..

- మూసి పునరుజ్జీవం చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటోంది
- ఈ క్రమంలో జపాన్ లో ఉన్న తెలంగాణ వాసులతో సమావేశమయ్యారు.
- ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం..
- తెలంగాణ అభివృద్ధికి అందరూ సహకరించాలి




హైదరాబాద్ : తెలంగాణ అభివృద్ధికి అందరి సహకారం అవసరం అని.. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. జపాన్ తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్య క్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. సొంత ప్రాంతాన్ని డెవలప్ చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వా నించారు. సమావేశంలో మాట్లా డుతున్న సీఎం రేవంత్ తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వివ రించారు. జపాన్ పర్యటనలో సీఎం.. అక్కడి తెలుగు సమాఖ్య నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహ కారం అవసరం అని ఉద్ఘాటించారు. అందరి అలోచనలను ప్రభుత్వం పరిగణలోకి తీసు కుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులను తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో జపాన్ లో ఉన్న తెలం గాణ వాసులతో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మిగతా..2లో




## బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని సీనియర్ యాక్టర్, బీజేపీ నేత మిథున్ చక్రవర్తి డిమాండ్ చేశారు. ముర్షిదాబాద్ హింసపై బెంగాల్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బెంగాల్‌లో శాంతి భద్రతలు ఘోరంగా దెబ్బ తిన్నా యని, ప్రభుత్వం విఫలమైంది కాబట్టే రాష్ట్రపతి పాలన విధించాల్సిన మిగతా..2లో

## ధరణితో దందాలు చేశారు.. అలాంటి వాటికి భూ భారతిలో చోటు లేదు..

గత పదేళ్లుగా ఆక్రమించిన భూ భాగోతం మొత్తం బయటకొస్తుందనే భయం వారికి పట్టుకుంది

భూ భారతిలో వాళ్ల ఆగడాలు బయటకు వస్తాయనే అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు

పేదల హక్కులు తీసేసి బడా బాబులకు అనుకూలంగా వాడుకున్నారు



హైదరాబాద్ : : ఆదిలాబాద్ జిల్లాలో భూ భారతి చట్టంపై అవగాహన కార్య క్రమంలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధరణితో దందాలు చేశారు.. మిగతా..2లో

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 20 - ఏప్రిల్ - 2025

# మీ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోండి..

మొదటి పేజి తరువాయి



"తెలంగాణలో పరిశ్రమలు రావాల్సి ఉంది.. మన దగ్గర భూమి సరిపడా ఉంది.. పరిశ్రమల్ని ఆహ్వానిస్తున్నాం.. గుజరాత్ లో సబర్మతి కట్టుకున్నారు.. బీజేపీ వాళ్లు డిల్లీలో యమున నది శుద్ధి చేస్తామంటారు.. కానీ తెలంగాణలో మూసి పునరుజ్జీవం చేస్తామంటే.. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్ళు అడ్డుకుంటున్నారు.. మూసి ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది.. చెరువుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనది.. నడి చెరువులో ఇండ్లు కడితే కూడా కూల్చొద్దు అంటున్నారు.. జపాన్ లో ఉండి మీరు కూడా చూస్తున్నారు.. సాగు నీరు.. పరిశ్రమల ఏర్పాటు.. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం.. తెలంగాణ అభివృద్ధికి అందరూ సహకరించాలి.. మీ ఊరు బాగుపడింది అంటే మీకు సంతోషం కాదా.. తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి.. జపాన్ లో ఉన్న మీరు కూడా మాతృభూమికి అంతో ఇంతో అండగా ఉండండి" అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకుపోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో డ్రై పోర్ట్ ఏర్పాటుతో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఉద్ఘాటించారు. జపాన్ పర్యటనలో సీఎం నాలుగో రోజు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా టోక్యోలు ఏర్పాటు చేసిన తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మూసీ నది ప్రక్షాళన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నాయని మండిపడ్డారు. "గుజరాత్‌లో మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్ కట్టుకుంటే, ప్రయాగరాజ్‌లో గంగానది ఒడ్డున రివర్ ఫ్రంట్ ఉంటే, మరి తెలంగాణలో మూసీ ప్రక్షాళన ఎందుకు కాకూడదు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీరు మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక అని ఆయన అన్నారు. నాలాల ఆక్రమణలు తొలగించకపోతే, చెరువుల మధ్యలో నిర్మాణాలు కూల్చకపోతే ప్రకృతి మనల్ని క్షమించదని ఆయన హెచ్చరించారు. మూసీ అభివృద్ధికి అడ్డుపడే శక్తులు బీఆర్ఎస్, బీజేపీలే అని ఆయన నిందించారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్థంభించే పరిస్థితి ఉంటే.. మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా.. అని ప్రశ్నించారు. అందుకే హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళన చేయాలని చెబుతున్నాని స్పష్టంచేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో తెలంగాణకు భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి. హైదరాబాద్‌లో అత్యాధునిక AI డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి NTT డేటా, నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా ముందుకు వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు 10 వేల 500 కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో ఈ క్లస్టర్ రూపుదిద్దుకోనుంది. ఈ మేరకు ఇరు సంస్థలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరోవైపు, తోషిబా సంస్థ రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేసింది. 562 కోట్ల రూపాయల పెట్టుబడితో TTDI సర్జ్ అరెస్టర్స్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఒప్పందం కుదిరింది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో NTT డేటా, నెయిసా నెట్‌వర్క్స్ ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ AI డేటా సెంటర్ క్లస్టర్ దేశంలోనే అతిపెద్ద AI కంప్యూట్ మౌలిక సదుపాయంగా నిలవనుంది. 25,000 GPU లతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన AI సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఇది సమకూరుస్తుంది. తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టు ఒక మైలురాయి కానుందని ధిమా వ్యక్తం చేశారు. ఈ క్లస్టర్‌కు 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తును వినియోగించనున్నారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను ఉపయోగించనున్నారు. అత్యున్నత పర్యావరణ, సామాజిక, పాలన ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థలతో భాగస్వామ్యం కలిగి AI ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు ఇది గణనీయంగా దోహదం చేస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..

## మే 1 నుంచి టోల్ ప్లాజా కొత్త రూల్స్

మొదటి పేజి తరువాయి

వాహనాల్లో గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జిపిఎస్) లేదా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (జిఎన్ఎస్-ఎస్) వంటి ఉపగ్రహ ఆధారిత సాంకేతికతను ఉపయోగిస్తారు. కొన్నిసార్లు దీనితో పాటు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలు కూడా ఉపయోగించవచ్చు.వాహనం యొక్క కదలికలను ప్రయాణించిన దూరాన్ని శాటిలైట్ ద్వారా గుర్తించి, ఆ సమాచారాన్ని కేంద్రీకృత సర్వర్‌కు పంపుతారు. ప్రయాణించిన దూరం మరియు రహదారి రకం ఆధారంగా టోల్ రుసుమును లెక్కిస్తారు.టోల్ రుసుము వాహన యజమాని యొక్క అనుసంధానించబడిన ఖాతా (బ్యాంక్ ఖాతా లేదా ప్రీపెయిడ్ వాలెట్) నుండి ఆటోమేటిక్‌గా డెబిట్ అవుతుంది.

ఆధారిత సాంకేతికత

చెల్లింపు చేయడంలో విఫలమైతే ఫాస్ట్‌ట్యాగ్ సస్పెండ్ చేయబడవచ్చు ఇతర వాహన సంబంధిత జరిమానాలు విధించబడవచ్చు. ఎంపిక చేసిన టోల్ ప్లాజాలలో ఈ వ్యవస్థ పనితీరు, సామర్థ్యం వినియోగదారుల స్పందన ఆధారంగా దేశవ్యాప్తంగా అమలు చేసే విషయంపై నిర్ణయం తీసుకుంటారు. మే 1 నుండి కొత్త సాంకేతికతను కొన్ని ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా టోల్ వసూలు విధానంలో మార్పులు ఉండవచ్చు.ఈ విధానంలో వాహనాల్లో గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జి పిఎస్) లేదా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (జిఎన్ఎస్ఎస్) వంటి ఉపగ్రహ ఆధారిత సాంకేతికతను ఉపయోగిస్తారు. కొన్నిసార్లు దీనితో పాటు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలు కూడా ఉపయోగించవచ్చు.వాహనం యొక్క కదలికలను మరియు ప్రయాణించిన దూరాన్ని శాటిలైట్ ద్వారా గుర్తించి, ఆ సమాచారాన్ని కేంద్రీకృత సర్వర్‌కు పంపుతారు. ప్రయాణించిన దూరం రహదారి ఆధారంగా టోల్ రుసుమును లెక్కిస్తారు.టోల్ రుసుము వాహన యజమాని యొక్క అనుసంధానించబడిన ఖాతా (బ్యాంక్ ఖాతా లేదా ప్రీపెయిడ్ వాలెట్) నుండి ఆటోమేటిక్‌గా డెబిట్ అవుతుంది.

నితిన్ గడ్కరీ స్పందన

టోల్ ప్లాజాలు ఉండవు కాబట్టి ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి.వాహనదారులు ఆగకుండా ప్రయాణించవచ్చు కాబట్టి సమయం ఇంధనం ఆదా అవుతుంది. టోల్ ప్లాజాల నిర్వహణ సిబ్బంది ఖర్చులు తగ్గుతాయి. టోల్ వసూలు మరింత సమర్థవంతంగా జరుగుతుంది.ప్రయాణించిన దూరం మేరకు మాత్రమే రుసుము చెల్లించే అవకాశం ఉంటుంది. శాటిలైట్ ఆధారిత టోల్ సిస్టమ్‌పై కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు వ్యవస్థను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించడం,టోల్ వసూలును మరింత సమర్థవంతంగా చేయడమే అని ఆయన తెలిపారు. మరో 15 రోజుల్లో శాటిలైట్ ఆధారిత టోల్ సిస్టమ్ కార్యచరణను మొదలుపెట్టే అవకాశం కనిపిస్తోంది.

## యుద్ధం ముగించకపోతే అమెరికా మారే దారి

మొదటి పేజి తరువాయి

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలు ప్యారిస్‌లో చర్చల్లో కీలక మలుపుని సూచిస్తున్నాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు వారాలు, నెలల తరబడి అత్యున్నత స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారని రూబియో వివరించారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శాంతి చర్చలు నిరర్థకంగా మారుతున్నాయని, ఇది కొనసాగితే ట్రంప్ తదుపరి చర్యలు తీసుకుంటారని ఆయన సూచించారు. శాంతి కుదిర్చేందుకు ట్రంప్ ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ఇతర ప్రాధాన్యతలు కూడా ఉన్నాయని రూబియో పేర్కొన్నారు.

చర్చలకు గడువు ముగిసిన దశలో

ఇక శాంతి చర్చలకు ఎక్కువ కాలం కేటాయించే అవకాశం లేదని స్పష్టం చేశారు. 'ఈ చర్చల్లో పురోగతి కనిపించకపోతే, ట్రంప్ దాన్ని వదిలేసి ముందడుగు వేస్తారు. ఇక నెలలు, వారాల పాటు ప్రయత్నించడం ఉండదు,' అని రూబియో పేర్కొన్నారు. ఉక్రెయిన్ శాంతి ఒప్పందం త్వరలోనే సాధ్యమవుతుందని ట్రంప్ గురువారం చేసిన వ్యాఖ్యలు ఈ నేపథ్యంలో మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ట్రంప్ తాజాగా ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందం కూడా చేసుకోవచ్చని ప్రకటించారు. ఇది అమెరికా వ్యూహంలో కొత్త మలుపు అని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధం కొనసాగితే, అమెరికా శాంతి చర్చల ప్రయత్నాలను నిలిపివేసి తన దారి తాను చూసుకుంటుందని మార్కో రూబియో చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీ యాంశంగా మారాయి.ఇప్పటి వరకూ అమెరికా శాంతి చర్చల్లో కృషి చేస్తూ వచ్చింది. అయితే, శాంతి ఒప్పం దాలు ముందుకు సాగకపోవడం, రష్యా వైఖరిలో మార్పు లేకపోవడం వంటివి అమెరికా కొత్త నిర్ణయాలకే దారి తీశాయి. అమెరికా ప్రజలు కూడా ఈ యుద్ధానికి ఆర్థికంగా మద్దతివ్వడం తప్పదన్న ఒత్తిడిలో ఉన్నారు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకొని, ట్రంప్ ప్రభుత్వం తన నయమైన మార్గాన్ని మార్చుకునే అవకాశాలు ఉన్నాయి.

## బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్యపై తీవ్రంగా స్పందించిన భారత్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు భబేష్ చంద్ర రాయ్ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను కిడ్నాప్ చేసి, హత్య చేశారు. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య తమ దృష్టికి వచ్చిందని, ఇది తమను ఎంతగానో కలిచివేసిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనార్టీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది మరొక ఘటన అని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివక్ష లేకుండా మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. భబేష్ చంద్ర రాయ్ ఉత్తర బంగ్లాదేశ్‌లోని దివాజ్‌పుర్‌కు చెందిన హిందూ మైనార్టీ నేత. గురువారం సాయంత్రం ఆయనకు ఫోన్ కాల్ రాగా, తాను ఇంట్లోనే ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయనను బలవంతంగా లాక్కెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నరబరి గ్రామంలో తీవ్ర గాయాలతో కనిపించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించనట్లు వైద్యులు ధృవీకరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేడర్ కు కేటీఆర్ కీలక పిలుపు..!!

మొదటి పేజి తరువాయి

ఎప్పుడు వచ్చినా ప్రజలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ సభలో కేసీఆర్ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టం చేస్తారని వెల్లడించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ కోసం గ్రేటర్ పరిధిలోని ప్రతీ కాలనీ నుంచి కేడర్ కదలాలని కేటీఆర్ సూచించారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని వెల్లడించారు. పార్టీ ఓటర్లు గా ఉన్న వారికి విప్ జారీ చేస్తామని, ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. బీఆర్ఎస్ సాధించిన విజయాలు అసమాన్యమైనవని, అనితర సాధ్యమైనవని కొనియాడారు. 2017 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150కి 99 కార్పొరేట్ స్థానాలు గెలిచి బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిం దని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో క్లీన్ స్వీప్ చేశామన్నారు. 2023 అసెం బ్లీ ఎన్నికల్లోనూ ఓఆర్ఆర్ లోపల గులాబీ జెండానే ఎగిరిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల ముందు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలతో ఉపయోగం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ పైన కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచకం సృష్టించారని కేటీఆర్ అన్నారు. తన అన్న ఇంటిని కూల్చలేదని విమర్శిం చారు. ధనవంతుల ఇళ్లను ముట్టుకోలేదని తెలిపారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని అన్నారు. హైడ్రా దెబ్బ, రేవంత్ చేతగానితనానికి హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని తెలిపారు. లక్ష మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల కడుపు కాంగ్రెస్ కొట్టిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నా రని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్టీపీలను కట్టి మూసీలోకి వ్యర్థాలు పోకుండా చేశామని గుర్తుచేశారు. మూసీ కోసం ఇండ్లను కోల్పోయినవారు బూతులు తిడితే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధరణితో దందాలు చేశారు.. అలాంటి వాటికి భూ భారతిలో చోటు లేదు..

మొదటి పేజి తరువాయి



అలాంటి వాటికి ఇప్పుడు భూభారతిలో చోటు లేదన్నారు. గత పదేళ్లుగా ఆక్రమించిన భూ భాగోతం మొత్తం బయట కొస్తుందనే భయం వారికి పట్టుకుంది.. ఇంట్లో కూర్చొని ధరణి తయారు చేశారు.. విచ్చల విడిగా దొంగ వార్తలు ప్రచురిస్తున్నారు.. భూ భారతిలో వాళ్ల ఆగడాలు బయటకు వస్తాయనే అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు.. తప్పుడు వార్తలకు ప్రయార్టీ ఇస్తున్నారు.. ప్రజలు ఆలోచించాలి అని సూచించారు. వాళ్ల లాగా దొంగ మాటలు చెప్పి అధికారంలోకి రాలేదు.. మాది ప్రజల ప్రభుత్వం.. ధరణికి భూ భాతరతికి చాలా తేడా ఉంద అని మంత్రి సీతక్క వెల్లడించింది. అయితే, అధికారులు తప్పుడు పనులు చేయకండి అని మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వం వీఆర్ఓలను వాడుకోని వదిలేశారు.. పేదల హక్కులు తీసేసి బడా బాబులకు అనుకూలంగా వాడుకున్నారు.. ఇక, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో కొంత మంది లీడర్లు డిక్టేటర్లుగా వ్యవహరిస్తున్నారు.. మంత్రి వర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లాకు ప్రయార్టీ ఉంటదని తేల్చి చెప్పింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. బీసీ బిల్లు కోసం ఎదురు చూస్తున్నాం అని పేర్కొనింది. జిల్లాలో ఎన్ని గ్రూపులు ఉన్నా సరే నేను సిన్సియర్ గా పని చేస్తున్నాను.. కొంత మంది తప్పును ప్రశ్నిస్తే వాళ్లకు నచ్చడం లేదు.. ఎంపీ ఎన్నికల్లో 4 లక్షల ఓట్లు తెప్పించాం.. అక్కడక్కడ లీడర్లు వేరే వాళ్లకు పదవు ఇవ్వొద్దని అంటున్నారు.. అలాంటి ఆలోచన తప్పు అన్నారు. రాజకీయం అంటేనే అందరు ఉండాలి.. అప్పుడు పబ్లిక్ లీడర్ గా పేరు వస్తుందని సీతక్క చెప్పుకొచ్చింది.

## కెనడాలో గ్యాంగ్ వార్.. బుల్లెట్ తగిలి భారత విద్యార్థిని మృతి

న్యూఢిల్లీ : జూ ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లిన భారతీయ విద్యార్థిని ఒకరు అక్కడ జరిగిన కాల్పుల్లో అన్యాయంగా ప్రాణాలు కోల్పోయారు. అంటారియో ప్రావిన్స్‌లోని హామిల్టన్ నగరంలో బుధవారం సాయంత్రం ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొహాక్ కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధావా (21) అనే విద్యార్థిని, పనికి వెళ్లేందుకు స్థానిక బస్టాప్‌లో వేచి ఉన్నారు. అదే సమయంలో రెండు కార్లలోని వ్యక్తుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ హర్‌సిమ్రత్ ఛాతీకి తగిలింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు హామిల్టన్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్ర గాయాలతో పడి ఉన్న హర్‌సిమ్రత్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ కాల్పుల ఘటనతో హర్‌సిమ్రత్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆమె అమాయకురాలని పోలీసులు స్పష్టం చేశారు. రెండు వాహనాల మధ్య జరిగిన గొడవలో ఈ దుర్ఘటన జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి లభించిన వీడియో ఆధారంగా, నల్ల కారులోని ప్రయాణికుడు తెల్ల కారుపై కాల్పులు జరిపినట్లు గుర్తించారు. ఘటన అనంతరం రెండు వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. హర్‌సిమ్రత్ రంధావా మృతి పట్ల టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది. హర్‌సిమ్రత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఘటనపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు హామిల్టన్ పోలీసులు వెల్లడించారు. ఘటనపై సమాచారం తెలిసిన వారు లేదా డ్యాష్ కెమెరా ఫుటేజీ ఉన్నవారు తమను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్

మొదటి పేజి తరువాయి

అవసరం ఉందని ఓ మీడియాతో అన్నారు. "బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశా. ఇప్పటికీ కేంద్ర హోం శాఖను అదే కోరుతున్నా. కనీసం ఇప్పుడైనా స్పందించి సైన్యాన్ని దించండి. అప్పుడు ఇక్కడ ఎన్నికలు సజావుగా జరుగుతాయి" అని అన్నారు. కాగా.. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముర్షిదాబాద్‌లో జరిగిన అల్లర్లపై స్పందించిన ఆయన.. ఇలాంటి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, వచ్చే ఏడాదిలో బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేగుతున్నాయి.

వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా..

ఇదిలా ఉంటే.. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 8-12 తేదీల మధ్య షంషేర్‌గంజ్, సూటి, ధులియాన్, జంగిపూర్ ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయి. ముగ్గురు మరణించగా.. వందల మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉద్రిక్తతల వేళ కలకత్తా హైకోర్టు ఆదేశాలతో భారీగా కేంద్ర బలగాలను మోహరించాల్సి వచ్చింది. మరోవైపు.. సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించొద్దన్న సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తిని ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ పట్టించుకోలేదు. మాల్దా క్యాంప్‌లలో ఉన్న బాధిత కుటుంబాలను కలిసి ఆయన మాట్లాడారు. మరోవైపు.. జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహాట్కర్ నేతృత్వంలోని బృందం సైతం రిలీఫ్ క్యాంప్‌లలో పర్యటించింది.

## మోదీ ప్రతిపాదనకు ఒప్పుకొన్న మస్క్- గేమ్ ఛేంజ్

మొదటి పేజి తరువాయి

అనేక అంశాలు ఆయనతో చర్చించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో భారత్- అమెరికా మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసే విషయంపై ఈ ఇద్దరు నాయకులు మధ్య సుదీర్ఘంగా ఫోన్ సంభాషణ సాగింది.ఈ సంవత్సరం ప్రారంభంలో వాషింగ్టన్ డీసీలో ఎలాన్ మస్క్‌తో జరిగిన సమావేశంలో ప్రస్తావ-నకు వచ్చిన అంశాలపైనా చర్చించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ మేరకు ఓ ట్వీట్ పోస్ట్ చేశారు. వివిధ సమస్యల గురించి మాట్లాడినట్లు పేర్కొన్నారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో భారత్ పురోగమించడానికి సహకరించాలని, అమెరికాతో ఉన్న సత్సంబంధాలను ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నామని వివరించారు.ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా, స్టార్‌లింక్ సంస్థలు.. భారత్‌లో తమ సేవలను ప్రారంభించడానికి ప్రణాళికలను రూపొందించుకుంటోన్న ప్రస్తుత పరిస్థితుల మధ్య- ప్రధాని మోదీ స్వయంగా ఆయనకు ఫోన్ చేయడం, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగాల్లో భాగస్వామ్యాన్ని కోరుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.భారత్‌లో టెస్లా కార్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పాలని భావిస్తోంది టెస్లా. ఈ విషయంపై అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే- దేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవల ను తీసుకురావడానికి ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోతో కూడా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కుదరినట్లు ఈ ఏడాది మార్చిలో రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండు రోజుల పాటు అమెరికాలో పర్యటించినప్పుడు ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు ప్రధాని మోదీ. టెస్లా ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం, అంతరిక్షం వంటి రంగాల్లో పెట్టుబడుల గురించి మాట్లాడారు. అప్పట్లోనే ఏకాభిప్రాయానికి వచ్చారు. మోదీ ఫోన్ కాల్‌తో ఆ కార్యాచరణ ప్రణాళిక మళ్లీ తెర మీదికి వచ్చింది.కాగా- మోదీ చేసిన ట్వీట్‌కు ఎలాన్ మస్క్ కొద్దిసేపటి కిందటే రిప్లై ఇచ్చారు. ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాన్ని నిర్ధారించారు. అలాగే- తన భారత పర్యటన గురించీ అధికారికంగా వెల్లడించారు. ప్రధాని మోదీతో మాట్లాడటం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని ఎలాన్ మస్క్ అన్నారు. ఈ ఏడాది చివర్లో భారత పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.ఐ

## జగన్ తో మనస్పర్థలు రావడానికి తొలి కారణం ఇదే: రఘురామకృష్ణరాజు



అమరావతి : జూవైసీపీ తరపున ఎంపీగా గెలుపొంది ఆ పార్టీ అధినేత జగన్ నే ఎదిరించిన చరిత్ర ప్రస్తుత ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుది. జగన్ కు వ్యతిరేకంగా మాట్లాడటానికి ఏపీలో ఎవరూ సాహసించని సమయంలో ఆయ నను రఘురామ ఢీకొన్నారు. వైసీపీలోనే ఉంటూ జగన్ పై, ఆ పార్టీలోని కీలక నేతలపై యుద్ధమే చేశారు. తాజాగా ఓ కార్యక్రమంలో రఘురామ మాట్లాడుతూ... జగన్ తో తనకు విభేదాలు ఎందుకొచ్చాయో వెల్లడించారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు పట్ల వైసీపీ నేతలు చులకనగా మాట్లాడేవారని... అలా మాట్లాడటాన్ని తాను విభేదించడం వల్ల జగన్ తో తనకు తొలుత మనస్పర్థలు వచ్చాయని రఘురామ తెలిపారు. ఆ తర్వాత విభేదాలు ముదిరాయని చెప్పారు. తాను రాజకీయాల్లోకి వస్తానని కలలో కూడా ఊహించలేదని... తాను రాజకీయాల్లోకి రాకముందే ఎంతో మందికి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించానని తెలిపారు. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం బలిజేపల్లిలో జరిగిన ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్ ల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రఘురామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక నుంచి రాజ్యసభకు వైఎస్ షర్మిల!

మొదటి పేజి తరువాయి

బలంగా ఉన్న రెడ్డి సామాజికవర్గం, క్రిస్టియన్ ఓట్లను ఆకర్షించడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని అంటున్నారు. అంతేకాకుండా తమ పార్టీ నేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ప్రాధాన్యమిస్తున్నామని రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చెప్పుకోవాలని కాంగ్రెస్ భావిస్తోందని అంటున్నారు. కర్ణాటకలో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాల్లో ఒకటి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు కేటాయించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల ముందు తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసినప్పుడే షర్మిలను రాజ్యసభకు పంపుతామని ఆ పార్టీ పెద్దలు హామీ ఇచ్చిరాంటున్నారు. దీంతో వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో షర్మిలను రాజ్యసభకు పంపాలని నిర్ణయించారని అంటున్నారు. రాజ్యసభలో బలమైన గొంతుక అవసరం అవ్వడం, షర్మిల కూడా వాగ్దాటి ఉన్న నాయకురాలు కావడంతో ఆమెను రాజ్యసభకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది.షర్మిలకు రాజ్యసభ ఇవ్వడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని కాంగ్రెస్ లెక్కలేసుకుంటోంది. బలమైన సామాజిక నేపథ్యంతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో షర్మిల తండ్రి రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుర్తింపు వల్ల షర్మిలకు పదవి ఇవ్వడం రాజకీయంగా ఉపయోగపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రస్తుతం ఎలాంటి అధికారిక పదవి లేకపోవడం వల్ల షర్మిల పోరాటానికి తగిన గుర్తింపు రావడం లేదని అంటున్నారు. ఏపీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన నుంచి ఆమె వెన్నుచూపని పోరాటం చేస్తూనే ఉన్నారు. అయితే ఏపీలో కాంగ్రెస్ స్థానాన్ని వైసీపీ ఆక్రమించడంతో ఆమె ప్రయత్నాలకు తగిన మద్దతు లభించడం లేదంటున్నారు. షర్మిలను రాజ్యసభకు పంపడం ద్వారా ఏపీలోని పాత కాంగ్రెస్ శ్రేణులకు నమ్మకం కలిగించాలని కాంగ్రెస్ భావిస్తోంది. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తామని చెప్పడం ద్వారా ఇతర పార్టీల్లో ఉన్న కాంగ్రెస్ కేడర్ ను తిరిగి ఆకర్షించాలని చూస్తోంది. ఇందుకోసం తెలంగాణ, కర్ణాటకల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాల సహకారం తీసుకోవాలని కూడా ఆలోచన చేస్తోందంటున్నారు. ఏ విషయంపైన అయిన స్పష్టమైన వైఖరి ప్రదర్శించగల నేర్పు, మాట తీరు కూడా షర్మిలకు అదనపు అడ్వాంటేజ్ అయిందని అంటున్నారు. ఆమెలా జనాలను ఆకట్టుకునేలా మాట్లాడే వారు కాంగ్రెస్ లో ఇప్పుడు తగ్గిపోయారని, దీంతో షర్మిల సేవలను దక్షిణాదిలో ఎక్కువగా వాడుకోవచ్చని కాంగ్రెస్ ఆలోచిస్తోందని అంటున్నారు.

## జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్..!

మొదటి పేజి తరువాయి

అధికారులతో సమీక్ష నిర్వహించారు హోంమంత్రి.. గుంటూరు, రాజధాని అమరావతి, హైకోర్టు, పొలిటికల్ పార్టీల ఆఫీసులు ఈ ప్రాంతంలో ఉన్నాయని.. పల్నాడులో ఫ్యాక్షన్ కొన్నిచోట్ల ఉంది.. నలభై గ్రామాల్లో ఫ్యాక్షన్ కనిపిస్తుందన్నారు.. ఇక, సైబర్ క్రైం ప్రకాశం జిల్లాలో జీరో వెల్లడించారు అనిత.. గుంటూరు జిల్లాలో అనేక కేసుల్లో రికవరీ బాగుందన్న ఆమె.. పోలీసుల భద్రత చూడాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో పోలీసులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇక, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముప్పై పోక్సో కేసుల్లో శిక్షలు పడ్డాయని తెలిపారు హోం మంత్రి అనిత.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 కోట్లు ఖర్చు పెట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పబ్లిక్, ప్రైవేట్ ప్లేసులలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు.. మరోవైపు, బాపట్ల సముద్రతీరప్రాంతంలో డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ప్రజల రక్షణే భద్రతగా పోలీసులు పనిచేస్తున్నారు. కొత్తగా పది పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం అన్నారు.. ప్రమోషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిపై దృష్టి పెడతామన్నారు.. గత ఐదేళ్లలో పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత..

## కీలక నిర్ణయాలకు సిద్ధమైన జగన్ - 22, 23 తేదీల్లో ప్రకటనలు..!

మొదటి పేజి తరువాయి

లేక పోరాటం చేయాలా అన్న దానిపై క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నేతలకు భవిష్యత్ రాజకీయంపై దిశానిర్దేశం చేసేందుకు జగన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం రెండు కీలక భేటీలు నిర్వహించబోతున్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి సంబంధించిన కీలక నేతలతో జగన్ భేటీ కాబోతున్నారు. ఇందులో 22వ తేదీన వైసీపీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీతో జగన్ సమావేశం కాబోతున్నారు. ఇందులో తాజా రాజకీయ పరిణామాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై జగన్ చర్చించనున్నారు. అలాగే పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం కూడా చేయబోతున్నారు. మరోవైపు ఈ నెల 23న జిల్లా సోషల్ మీడియా, వైసీపీ అధ్యక్షులతో వైఎస్ జగన్ సమావేశం అవుతారు. ఇందులో వైసీపీ సోషల్ మీడియా తిరిగి యాక్టివ్ కావడంపై దిశానిర్దేశం చేయబోతున్నారు. అసలే కూటమి సర్కార్ కేసులతో వైసీపీ సోషల్ మీడియా పూర్తిగా డల్ అయిపోయింది. దీంతో భవిష్యత్తులో ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లాలన్న దానిపై సోషల్ టీమ్స్ కు జగన్ దిశానిర్దేశం చేస్తారు. అలాగే జిల్లాల అధ్యక్షులు ఆయా జిల్లాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ తప్పిదాలు, ఎన్నికల హామీల ఉల్లంఘనపై జనంలోకి వెళ్లి ఎలా వివరించాలో జగన్ సూచనలు చేయబోతున్నారు. వైసీపీని, ఎంపీ పదవినీ, రాజకీయాల్ని వీడిపోయిన విజయసాయిరెడ్డి ఇప్పుడు తన చుట్టూ కోటరీ ఉందంటూ పలుమార్లు చేసిన విమర్శలపై జగన్ ఈ భేటీల్లో క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే మద్యం కుంభకోణం పేరుతో కూటమి సర్కార్ తమను టార్గెట్ చేస్తున్న తీరుపైనా నేతలకు వివరిస్తారు. దీంతో పాటు కేంద్రంలో ఎన్డీయే సర్కార్ తో వ్యవహరించాల్సిన తీరుపైనా ఎంపీలకు కీలక సూచనలు చేస్తారని తెలుస్తోంది.ఐ

## విశాఖ మేయర్ పీఠం కూటమి కైవసం

మొదటి పేజి తరువాయి

జీవీఎంసీలో మొత్తం పార్టీని వీడటంతో కూటమి బలం పెరిగింది.97 మంది సభ్యులు ఉన్నారు. ఈనాటి సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. వీరంతా అవిశ్వానికి మద్దతుగా ఓటు వేశారు. పార్టీ మారిన కార్పొరేటర్లను కట్టడి చేసేందుకు వైసీపీ విప్ జారీ చేసినా వ్యూహం ఫలించలేదు. మరోవైపు కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ సభ్యులు బహిష్కరించారు. దీంతో, వైసీపీ మేయర్ హరివెంకట కుమారి పదవిని కోల్పోయారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతలు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని వేడుక చేసుకున్నారు. విశాఖ జీవీఎంసీ మేయర్ పీఠంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. జీవీఎంసీ మేయర్ పీఠాన్ని అధికార టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కైవసం చేసుకుంది. వైసీపీ మేయర్ హరి వెంకట కుమారిపై కూటమి కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాసానికి అనుకూలంగా 74 మంది సభ్యులు ఓటేయడంతో నో కాన్ఫిడెన్స్ మోషన్ పాస్ అయ్యింది.కాగా, కోరమ్ సరిపోవడంతో శనివారం (ఏప్రిల్ 19) జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్. సమావేశం ప్రారంభం కాగానే.. హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకుని ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. మరోవైపు.. ప్రతిపక్ష వైసీపీ సభ్యులు కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు. మేయర్ పీఠం దక్కడంతో..

కూటమి కార్పొరేటర్లు ఆదివారం (ఏప్రిల్ 20) మేయర్?ను ఎన్నుకోనున్నట్లు సమాచారం.కాగా, విశాఖ మేయర్ పీఠం కోసం అధికార కూటమి, వైసీపీ ఎత్తుకు పై ఎత్తులు వేశాయి. ఇరు వర్గాలు కార్పొరేటర్లను క్యాంపులకు తరలించాయి. పీఠాన్ని ఎలాగైనా కాపాడుకోవాలని వైసీపీ చివరి వరకు విశ్వప్రయత్నం చేసింది. చివరకు కార్పొరేటర్లకు విప్ కూడా జారీ చేసింది. అయినప్పటికీ మేయర్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో విశాఖ మేయర్ సీటు కూటమి వశమైంది. విశాఖ మేయర్ పీఠం దక్కడంతో కూటమి సభ్యులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాస్ రావు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడారని అన్నారు. త్వరలోనే మంచి కూటమి నుంచి మంచి మేయర్ ను ఎన్నుకుంటామని తెలిపారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ.. న్యాయం, ధర్మం గెలిచిందని అన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతిలి సందర్భంగా పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి మరియు కాకాని సెంటర్లో ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలు లేసి ఘన నివాళు లర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు

## స్వర్ణాంధ్రయు స్వచ్ఛ ఆంధ్ర. (ఏం వేస్ట్ కియోస్క్) ఈ వ్యర్థాల సేకరణ




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పెదకాకాని గ్రామం పంచాయతి ఆధ్వర్యంలో పెదకాకాని గ్రామం సెంటర్ నందు ఏర్పాటు చేసిన ( ఏ వేస్ట్ కియోస్క్) కౌంటర్ ను ప్రారంభించి న్నారు దానిలో భాగంగా పెదకాకానిలో (పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు సేకరణ కార్యక్రమం) ను ప్రారంభించిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు. తదితరులు పాల్గొన్నారు

## ఈబి వేస్ట్ పై పొన్నూరులో ప్రచారం ర్యాలీ..






పొన్నూరు ఏప్రిల్ 19. జనం రిపోర్టర్:పర్యావరణ సమతుల్యత తగ్గించేందుకు ఎలక్ట్రానిక్ వ్యర్థాలు( ఈ వేస్ట్) కారకాలుగా మారతాయని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈబి వేస్ట్ వ్యర్థాలను ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి సేకరించారు. ఈబి వేస్ట్ వ్యర్థాలపై కలుగు అనర్థాలు ,పరిణామాలను ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలో ఈబి వేస్ట్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు అందించాలని లేదా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఈ బివేస్ట్ కౌంటర్ వద్ద పట్టణంలోని సంస్థల సభ్యులు అందించాలని కమిషనర్ రమేష్ బాబు పిలుపునిచ్చారు. ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏ మ్ సి చైర్మన్



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : మండలం లోని గుమ్లాపూర్ గ్రామం లో ఐకేపీ సెంటర్ మరియు డీసీఎంస్(నా బార్డ్) ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కోనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు గిట్టుబాటు ధర కలిపించడమే కాకుండా మన ప్రజా ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న మన రేవంత్ రెడ్డి,మన ప్రజా ప్రభుత్వం కాబట్టి రైతులు మేలు గురించి మరియు రైతులను రాజు ను చేసే ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాబట్టి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలపూరి శ్రీకాంత్,మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మి నారాయణ,బి.ఓదెలు, గుమ్లాపూర్ ఎఫ్ పి ఓ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి, ఐకేపీ సెంటర్ ఇన్చార్జి లక్ష్మణ్ రఘుపతి రెడ్డి, కొలాపూరి హన్మంతు,లింగాల నందు,మండల మల్లేశం,బి రాజశేఖర్, వి.కర్ణకర్ రైతులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై వైద్యశాలలో అవగాహన కార్యక్రమం..





పొన్నూరు ఏప్రిల్ 19. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం అధికారి కే .ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై డెమో నిర్వహించి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా చర్యలు చేపట్టాలి ?జాగ్రత్తలు వహించాలని వివరించారు. అనంతరం వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్, సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాల అవగాహన పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బందితోపాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన కమిషనర్ రమేష్ బాబు.






పొన్నూరు ఏప్రిల్ 19. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, పొన్నూరు పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల ఒకటి దాహార్తి తీర్చేందుకు సచివాలయ ఉద్యోగులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలో దాతలు ముందుకు వచ్చి వేసవి లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో గౌతు లచ్చన్న 19వ వర్ధంతి.



పొన్నూరు ఏప్రిల్ 19 .జనం రిపోర్టర్:స్వాతంత్ర్య సమరయోధుడు,భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా శనివారం పొన్నూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తేజపా శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బోర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ పైరజ్ ఖాన్, పొన్నూరు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మరియు పొన్నూరు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న బాబు వైద్యానికి ఆర్థిక సహాయం




వరంగల్: ఏప్రిల్19(జనం రిపోర్టర్) వరంగల్ లోని ఉర్సుగుట్ట, కరీమాబాద్ ప్రాంతానికి పసునూరి సంపత్ కొడుకు వయస్సు 4 నెలలు. హనుమకొండ లోని మిషన్ హాస్పిటల్ లో బాబు,పాప ఇద్దరు (కవల పిల్లలు) కలిసి జన్మించడం జరిగింది. పాప పుట్టిన వెంటనే చనిపోయింది. బాబు కూడా శ్వాస సమస్యలతో జన్మించగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. కొంతవరకు నయమైంది. కానీ మళ్ళీ ఇబ్బందులు మొదలవగా మొదట వరంగల్ ఎంజిఎంకు తీసుకెళ్లారు. అక్కడ వెంటిలేటర్ అవసరం పడగా, ఎంజీఎంలో అందుబాటులో లేకపోవడంతో హన్మకొండ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. బాబు తల్లిదండ్రులు చాలా పేదవారు. తండ్రి ఒక చిన్న ప్రైవేటు ఉద్యోగి. బాబును ఎలాగైనా బ్రతికించుకోవాలని తన దగ్గర ఉన్న డబ్బులు పెట్టి తర్వాత అందిన కాడ అప్పుచేసి ఇప్పటివరకు 4.5 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. బాబు వెంటిలెటర్ మీద ఉన్నాడు. ఇంకా ఎన్ని రోజులు హాస్పిటల్ లో ఉండాలో తెలియదు. కావున దాతలు చిన్నబాబు కోసం తమ వంతు ఆర్థిక సహాయం చేయవలసిందిగా బాబు తండ్రి దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ మిత్రులు మరియు దాతల సహాయంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము 10,200 రూపాయల ఆర్థిక సహాయం బాబు తండ్రి పసునూరి సంపత్ కు అందజేయడం జరిగింది. అదేవిధంగా వరంగల్ కు చెందిన సహయోగ్ ఫౌండేషన్ వారు తమ ఫౌండేషన్ సభ్యుల నుంచి సేకరించిన 12,000 రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.



ఈ కార్యక్రమంలో సహయోగ్ ఫౌండేషన్ సభ్యుడు వంగ రాకేష్,వంగరి (గొట్టిముక్కుల) చరిత సాగర్ విశ్వతేజ, తోకల ప్రణీత్, గోలి రాజు, కందగట్ల వెంకటేశ్వర్లు, రామ వివేక్,శ్రీనివాసరావు మాదా, పాము సదాశివరావు, కోమాండ్ల అఖిల్, బోయిన పవన్ కుమార్, కార్తీక్ బొల్లెపల్లి, దొంతి రఘు, రూపవతి, కర్రే శ్రీను, సహయోగ్ ఫౌండేషన్ ఫౌండేషన్ అధ్యక్షుడు భాషబోయిన సంతోష్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండలంలో ఘనంగా స్వచ్ఛాంధ్రాప్రదేశ్ కార్యక్రమం.



రాజవొమ్మంగి, ఏప్రిల్ 19 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి,రాజవొమ్మంగి తదితర ప్రాంతాల్లో శనివారం స్వచ్ఛాంధ్రాప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ పాల్గొని ప్రతి నెల 3వ



శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి ర వ ు ణి , త వ ా నీ ల్దా ర్ సత్యనారాయణ,ఎంపీడీఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు,ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ వడుగుల జ్యోతి,ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,స్థానిక ప్రజాప్రతినిధులు నేషనల్ హైవే అధికారులు సచివాలయం సిబ్బంది,పలు ప్రభుత్వ శాఖల అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలిని తెలిపారు ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల కలిగే అనార్థాలను వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను,స్థానిక ప్రజాప్రతినిధులను ఆయన అభినందించారు సర్పంచ్ రమణి మాట్లాడుతూ పంచాయతీ పరిశుభ్రతలో భాగంగా ట్రాక్టర్ ద్వారా ప్రతి రోజూ ప్రతి ఇంటికి వెళ్ళి చెత్తను సేకరించి దూరంగా ఉన్న డంపింగ్ యార్డులో వేయడం జరుగుతుందని తెలిపారు తహశీల్దార్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఎంపీడీఓ యాదగిరిశ్వరరావు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో పరిశు భ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలియజేశారు హైవే అధికారులు మాట్లాడుతూ నేషనల్ హైవే రహదారుల వెంట పరిశుభ్రతను పాటించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పలు ప్రభుత్వ శాఖల అధికారులు,సచివాలయం సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛాంధ్రాప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా జడ్డంగి పోలీసు స్టేషన్ పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం.




రాజవొమ్మంగి, ఏప్రిల్ 19 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జడ్డంగి పోలీసు స్టేషన్లో స్వచ్ఛాంధ్రాప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్ఐ చినబాబు అధ్యక్షతన సిబ్బంది ద్వారా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేసారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి,ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు ఈకార్యక్రమంలో ఆయనతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పాల్గొన్న గుంటూరు పట్టణం, నెహ్రూ నగర్ 56 వ డివిజన్ కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను)






గుంటూరు( ( జనం రిపోర్టర్ ) : గుంటూరు పట్టణం నెహ్రూ నగర్ 56 వ డివిజన్ 162 వ సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమాలలో 56వ డివిజన్ కార్పొరేటర్ కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) పాల్గొనడం జరిగినది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం"గా ప్రకటించింది, నెలవారీ ఇతివృత్తాలు మరియు బహుళ-విభాగాల సహకారం ద్వారా పరిశుభ్రమైన మరియు పచ్చని రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుంది. కార్యక్రమం యొక్క థీమ్: ఈ -చెక్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ) కార్యక్రమం తేదీ: 19-04-2025 శాస్త్రీయ సేకరణ, పారవేయడం మరియు పర్యావరణ మరియు ఆరోగ్య ప్రమాదాలను నివారించడానికి ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ -వ్యర్థాలు) నిర్వహణపై దృష్టి సారిస్తుంది. ఈ కార్యక్రమం లో డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేడక శ్రీను, ఎస్ ఎస్ గుడిమెట్ల ఇసాక్ నోడల్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## గ్రామాలను అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ధర్మపురం, చంద్రఘడ్ గ్రామాలకు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమర్ చింత మండలంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తన పని చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆయన మండలంలోని ధర్మపురం, చంద్రగడ్ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. తొలుత ఆయన ధర్మపురం గేటు వద్ద రెండు కోట్ల రూపాయలతో చేపట్టే బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నందిమల్ల గ్రామంలో ఒక కోటి 40లక్షల రూపాయలతో చేపట్టే బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మపురం, నందిమల్ల గ్రామాలకు చాలా సంవత్సరాలుగా రోడ్లు లేవని రోడ్ల నిర్మాణం కోసం గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నేడు నెరవేరుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే నందిమల్ల ధర్మపురి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. నందిమల్ల గ్రామానికి తాగునీటి వసతి కోసం కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కారం కోసం ఒక ప్రణాళిక తయారు చేసి ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, టీపీసీసీ చైర్మన్ నాగరాజు గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తో పాటు అమర చింత నందిమల్ల ధర్మపురం గ్రామాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో రన్ ఫర్ జీసస్............. కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సంఘాలు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం పట్టణంలోని క్రైస్తవ సంఘాలు శనివారం ఉదయం 7 గంటల నుండి బాలాజీ చౌక్ సెంటర్ నుండి లింగవరం కాలనీ వరకు రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ జోసఫ్ ఆండ్రూస్,మండల యునైటెడ్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం సత్యానందంలు మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమంలో మండలంలో క్రైస్తవ సంఘాల నుంచి సుమారు 1000 మంది వరకు యువకులు,వృద్ధులు,మహిళలు పాల్గొని తెల్లని వస్త్రాలు ధరించి, తెల్లని జండాలతో రన్ ఫర్ జీసస్ అంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి క్రైస్తవుడికి ప్రభువైన ఏసుక్రీస్తు కృప వారిపై ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంతాట ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాయ్ కుమార్, ఇమ్మానియేల్,జాషువా డానియల్, ఎలీషా,అబ్రహం,సుజ్ఞాన రావు తదితర క్రైస్తవ సంఘాలు,సంఘ కాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చిట్టిబాబు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రాజాల చిట్టిబాబు ప్యానెల్ విజయం సాధించింది. చిట్టి బాబు తమ ప్రత్యర్థి ఆర్ వెంకటరావు పై 17 ఓట్లు మెజార్టీ తో గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా కాపిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శిగా సోము గౌరీ శంకర్, కోశాధికారిగా పలివెల నాగేంద్ర రాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా మాచికంటి శ్రీనివాస భారతి లు విజయం సాధించారు. ఎన్నికల పర్యవేక్షకులుగా న్యాయవాదులు బాధ జాన్ బాబు, మల్ల గంగాధర్, అచ్యుత రామారావు వ్యవహరించారు. విజేతలను సీనియర్ న్యాయవాదులు చెలంకూరి రామకృష్ణ, ఏ కుక్కుటేశ్వరరావు, చిట్టంశెట్టి పుల్లయ్య, బుగతా శివ, చెక్కపల్లి శ్రీనివాస కుమార్ తదితర న్యాయవాదులు అభినందించారు.

## ఎన్టీఆర్ కాలనీలో ఉన్న ప్రజలకు మౌలిక సత్యాలు కల్పించాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రేపల్లె పట్టణంలో గతంలో జగనన్న కాలనీగా ఏర్పడి,ప్రస్తుతం పిఎంవై యన్టిఆర్ నగర్ గా పేరు మార్చబడినా చోట నివాసానికి అవసరమైన కనీన సదుపాయాలు ఏర్పాటుచేయించాలి అని రాష్ట్ర రెవిన్యూమంత్రి గారి కార్యాలయంలో అనగాని. శివప్రసాద్ గారికి వినతిపత్రం చేయడం జరిగింది..లి పీఎంవై యన్టిఆర్ నగర్ అభివృద్ధి కమిటిగా సమస్యలు పరిష్కారం కోసం అనగాని. శివప్రసాద్ గారిని కలిసి సమస్యల మీద ప్రస్తుతం ఇల్లు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇళ్ళు కట్టుకోవాలని,లేకపోతే స్థలాలు వెనక్కి తీసుకుంటాం అని ఒత్తిడి చేయడంతో లక్షలు రూపాయలు అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నామని,సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ, మంచినీళ్లు సదుపాయాలు లేకపోవడంతో ప్రస్తుతం తీవ్రఇబ్బందులు పడుతూ వర్షాకాలంలో సొంత ఇళ్ళు కూడా ఖాళీ చేయవలసినా పరిస్థితి వస్తుందని తమ సమస్యలు గౌరవ మంత్రివర్యులు గారు పట్టించుకుని శాశ్వత సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయాలి,అప్పటివరకు వర్షాకాలంలో కనీసం నడవడానికి ప్రధాన రోడ్లు మీద గ్రావెల్ ద్వారా అయినా మేరకలు వేసేలాగా అధికారులుకు చెప్పాలని కోరుతూ ఇతర సమస్యలు కూడా కలిపి వినతిపత్రం అందజేసి శివప్రసాద్ గారిని కోరడం జరిగింది,ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి పట్టణంలో పలు వార్డుల్లో ప్రజలు 1159 మంది సెంటు స్థలంలో అప్పులు చేసి ఇళ్ళు కట్టుకుని నివాసం ఉంటున్నారు, కానీ గతంలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయకపోవడం,మట్టి రోడ్లు కూడా మెరకలు లేకపోవడంతో ఇప్పుడు వర్షాలు వస్తే వర్షం నీళ్లలో నెలలు తరబడి దోమలు,పాములు మధ్య నివాసం ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది, ఇల్లు కట్టకుండా చెప్పిన గత ప్రభుత్వం సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారు కనీసం ఇప్పటి కూటమి ప్రభుత్వం చొరవచేసి ఎన్టీఆర్ నగర్ గా పేరు కోడా మార్పు చేశారు కావున అన్ని విధాల సదుపాయాలు కల్పించాలని అన్నారు,ఫ్లాట్ నెంబరు ఆధారంగా డోర్ నెంబరు కేటాయించాలి,ప్రతిఇంటికి ఉచిత మంచినీటి కనెక్షన్ ఇవ్వాలి,అప్పటి వరకు ప్రస్తుత వేసవిలో మంచినీటి ట్యాంకర్స్ ద్వారా మంచినీరు అందించాలి.వీధిదీపాలు ప్రతి రోజు వెలిగే విధంగా ఎప్పటికప్పుడు పాడైన బల్బుల స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేయాలి.ప్రస్తుతం నిరంతరం వెలుగుతున్న వీధిదీపాలు ఉదయం పూట ఆపి,రాత్రి వెలిగేలాగా చేసి బల్బులు ఎక్కువ పాడవకుండా చర్యలు తీసుకోవాలి.అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ నిర్మించాలి,దోమలుని అదుపు చేయడానికి పాగింగ్ వాహనం తిరిగేలాగా ఆదేశాలివ్వాలి.ఈ కార్యక్రమంలో యన్టిఆర్ నగర్(జగనన్న కాలనీ) అభివృద్ధి కమిటి కన్వీనర్ వి.దనమ్మ,కో కన్వీనర్ కె.రవికుమార్,సహాయకార్యదర్శి కె.నాంచారమ్మ,వనజాక్షి,కృష్ణకుమారి,రాధా, స్వావమ్మ,కే.వీరాంజనేయులు,సిపిఎం నేతలు డి.అగస్టిన్,కే.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు...

## గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రేపల్లె ప్రాజెక్ట్ పరిధిలోని, గర్భవతులుకు శ్రిమంతములు, పిల్లలకు అన్నప్రసన్న మరియు కార్యాలయ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమము చిన్న పిల్లలకు తల్లి పాలు ఇచిన వెంటనే నిద్ర పుచుటకు అనువుగా ఉండేందుకు ఉయలను ప్రారంబించారు మరియు ఈ కార్యక్రమము నందు బాల్యవివాహాలు,మూడనమ్మకాలు పై మరింత అవగహన పెంపొందించుటకు కుపోషణ దిష్టి బొమ్మను రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులై శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివ ప్రసాద్ మరియు రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీమతి రామ లక్ష్మి ఎంపీడీవో ఎం శోభ రాణి చేతుల మీదుగా దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది పౌష్టికాహారా పక్షోత్సవం లో భాగంగా పిల్లలకు అందించవలసిన పౌష్టికాహారం మరియు దాని యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రంలో ఎక్షిబిషన్ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన వంటకాల తయారీ విధానం గురుంచి మరియు రాగిపిండి తో వివిధ రకాల వంటల తయారీ మరియు వాటిలోని పోషకాలు గురుంచి ఎక్షిబిషన్ మరియు, వివరించటం కార్యాలయం నందు అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించినారు. ఈ కార్యక్రమము నందు రేపల్లె మండల తహశిల్దార్,ఎం.డి,ఓ మరియు పట్టణ ఎస్సై,రూరల్ సురేష్ ,ఎ పి మ్ పౌష్టికాహారా ఆవశ్యకతను వివరించారు.సిడిపిఓ ఎం సుచిత్ర సూపర్వైజర్లుమంజుల ,నాంచారమ్మ,రజని,వెంకటరత్నం,శివ జ్యోతి,నాగలక్ష్మి మరియు అంగన్వాడీ కార్యకర్త లు కార్యాలయ సిబ్బంది.

## స్వచ్ఛంద స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇ – వ్యర్థాల నిర్వహణ పై పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ సెంటర్లో ఇ – వేస్ట్ కౌంటర్ ను ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సెంటర్ ను పరిశీలించిన రెవెన్యూ డివిజనల్ అధికారిణి శ్రీమతి యన్. రామలక్ష్మి గారు మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా డిస్పోజ్ చేయకపోతే నేల, నీరు, వతావరణం కలుషితమై, మానవాళి మనుగడ దెబ్బతింటుందని తెలియచేశారు. ఇ – వేస్ట్ సెంటర్ కు వచ్చిన సిబ్బంది, ప్రజలు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కట్టా మంగ గారు, తాహసీల్దార్ శ్రీ యం. శ్రీనివాసరావు గారు, మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కట్టా మంగ గారు, కమీషనర్ శ్రీ కె. సాంబశివరావు గారు, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు, పట్టణ జనసేన అధ్యక్షులు శ్రీ ఆర్. మహేష్ , పట్టణ బి. జె. పి. అధ్యక్షులు శ్రీ వి. శివరామ్ ప్రసాద్, తెలుగు దేశం నాయకులు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు...

# 4 వసంతాల మేయర్ పదవి సంతృప్తినిచ్చింది . ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది.

**సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం.**

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**



విశాఖపట్నం ఏప్రిల్ 19 ( జనం రిపోర్టర్ ) : మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు వసంతాలపాటు మేయర్ గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు.ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, “బస్ బే” లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు వారికి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలకు ఆరోగ్యం



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అవుతుందని పట్టణ సీఐ మల్లికార్జునరావు తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో పోలీసులు రెవెన్యూ సిబ్బంది స్వచ్ఛందర స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా రహదారులను శుభ్రం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గృహాలు చుట్టూ మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రహదారులను మురికి చేయరాదని తెలియజేశారు ప్రభుత్వాలు సత్యా ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధపు స్వర్ణాంధ్రప్రదేశ్ తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయని ప్రతి శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు

## ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ తో నిర్మాత సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



( జనం రిపోర్టర్ ) : ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాద పూర్వ కంగా కలిశారు ఈరోజు ఫోటో స్టేడియంలో జరిగే సంగీత విభావరి అద్భుతంగా ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు సంగీత కార్యక్రమాల పట్ల విశాఖ ప్రజలు ఎంతో మక్కువ చూపుతారని, మరిన్ని కార్యక్రమాలు నిర్వ హించాలని అన్నారు కార్య క్రమంలో ప్రముఖ డైరెక్టర్ మెహర్ రమేష్, జనసేన నేతలు సునీల్,రఘు, సతీష్,శ్రీధర్,ఈశ్వర రావు రాజేష్,ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఇప్పటికీ అంటరానితనం ఉండడం విచారకరం

**ఈర్లదిన్నె లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మక్తల్ ఎమ్మెల్యే**



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు దాటిపోయిన గ్రామాలలో ఇప్పటికి అంటరానితనం ఉండడం శోచనీయమని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం అయినా ఆత్మల చింత మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అస్పృశ్యతను పారద్రోలాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ప్రపంచంలోనే అటువంటి మేధావి ఎవరూ లేరని



కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నీ ఈరోజు ఎమ్మెల్యే అయినా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగం వల్లే పదవులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్ గ్రామ నాయకులు చుక్క చిన్న ఆశి రెడ్డి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కోసం ఆత్మకూరులో కంటైనర్ ఏర్పాటు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో ఇటీవల ప్రారంభించిన డయాలసిస్ కేంద్రం లో ఎలాంటి పరికరాలు లేవని రోగులు ఆరోపించడంతో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పందించి డయాలసిస్ నిర్వహణ కోసం తాత్కాలికంగా ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం ఓ కంటైనర్ ను పంపించారు. ఈ కంటైనర్ను ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పరమేష్, రహమతుల్లా, నల్లగొండ శ్రీనివాసులు, తులసిరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ రోగుల కోసం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఈ కంటైనర్ పంపించినట్లు తెలిపారు. తాత్కాలికంగా డయాలసిస్ నిర్వహణ జరుగుతుందని రోగులు అధైర్యపడవద్దని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వాలకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశమంతా స్వచ్ఛంగా ఉండాలని 2014లో మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్ కార్యాలయంలోని సిబ్బంది నాయకులు పట్టణంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు ఆనాడు పదిమంది ముఖ్యమంత్రులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేసి చేయడం జరిగిందని ఆ కమిటీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షుడుగా ఉన్నారని ఆయన తెలియజేశారు అప్పటినుండి వచ్చేంత ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కార్యక్రమాన్ని ప్రతి శనివారం కొనసాగించాలని తలచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోని అధికారులు ప్రచాఫ్ ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు గృహాల్లో కానీ ప్రభుత్వ కార్యాలయాలు గారి వ్యర్థంగా పడి ఉన్న సామాన్లను సచివాలయాలకు అప్పగిస్తే మీరు అందించిన వాటి వివరాలను రాతపూర్వకంగా మీకు తెలియజేయడం జరుగుతుందని అవి ఏవైనా అమ్మకం జరిగితే దానికి వచ్చిన నగదును మీ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గృహాల మధ్యలో మురుగునీరు నిలవ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు రోడ్లను మురికి చేయరాదని తెలియజేశారు వ్యర్థాలను రహదారిపై వేయడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఎస్సై తిరుమలరావు రెవిన్యూ ఎంపీడీవో పోలీస్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు

## విశాఖపట్నం 42 వ వార్డు కనకారావు



( జనం రిపోర్టర్ ) : వీధిలో సందులో రహదారిలో మెకానిక్ చేయడం ఆటోలు రిపేర్ చేయడం మరియు ఆటోలు అనునిత్యం పార్కింగ్ చేయడం స్థానికులకు తీవ్ర ఇబ్బందిగా ఈ విషయంపై స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు

## జేఈఈ మెయిన్ పరీక్షలో విజ్ఞాన్ విజయపరంపర.



పొన్నూరు ఏప్రిల్ 19. జనం రిపోర్టర్ :ఐఐటీ జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో “విజ్ఞాన్” విద్యార్థులు విజయపరంపర మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మా వద్ద ఐఐటీ %-% జేఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 50 శాతం మంది విద్యార్థులు 90 శాతం పర్సంటైల్ సాధించారు. ఇందులో వై. విష్ణుకార్తీక్ (99.45), ఆర్.శ్రీకాంత్ (98.38), కే.విష్ణు వర్ధన్ (98.05), ఎం.ఉమేష్ ఎన్ఎస్ఎల్ నారాయణ్ (97.01), ఎస్.ప్రేమ్ సాగర్ (96.33), ఏ.రిక్విత్ (96.30), ఎస్డీ.అర్షద్ (96.29), ఎస్కే ఎంరోజ్ బాష (96.13), ఆర్.నాగ జశ్వంత్ (94.11), ఎంవీ. గౌతమ్ రెడ్డి (93.74), కే.చరణ్‌రాజ్ (93.73), వీ.కౌశిక్ (93.47), వీ.యశ్వంత్ మణికంఠ (93.11), ఎస్.అవినాష్ (91.08), (93.55), సీ.రేవంత్ (93.45), పీ.అమర్ లోకేష్ (93.48), ఎల్‌పీజీ సాయి (92.24), బీ.సాయి రామ్‌రెడ్డి (92.16), వై నాగ వీర కార్తికేయ (90.96), కే.తరుణ్ గుప్త (90.49), బీ.హేమంత్ (90.21)లు ఉత్తమ పర్సంటైల్‌తో రాణించారని వెల్లడించారు. గత 48 సంవత్సరాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు తగిన విధంగా తాము అందజేస్తున్న అత్యున్నత స్థాయి విద్యా విధానం వల్లనే తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహన్ రావు, వై. వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## గాయం వారి పాలెంలో పోషన్ పక్వాడా కార్యక్రమం



పొన్నూరు ఏప్రిల్ 19 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలం గాయంవారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషన్ వక్వాడా, స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ డొక్కు మణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం ఇస్తున్న పాలు, గుడ్డు , ఆకుకూరలుల తో పాటు ఉచిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అంగనవాడి కేంద్రాల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలని ఆమె సూచించారు. పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా తల్లులకు గర్భిణీలకు చిన్నారులకు పౌష్టికాహారం పై అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించారు. అంగన్వాడీలు తయారుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ ను తిలకించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నూరు శాతం అమలు చేస్తామని లబ్ధిదారుల తోపాటు గ్రామ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మున్నంగి సుబ్బారెడ్డి, ఏఎన్ఎం ఏ రాణి ,ఆశా వర్కర్ ఎం వెంకటరమణ ,అంగన్వాడి కార్యకర్తలు డి. రత్న కుమారి ఎం కోమలి అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రార్ధన మందిరం ఎర్రగట్టు ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్.






ఎటపాక (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా,యటపాక మండలపరిధిలోని ఎర్రగట్టు గ్రామం లోనియేసుక్రీస్తు ప్రార్ధన మందిరంఆధ్వర్యంలో యటపాక ఫాస్టర్స్ కో ఆర్డినేటర్ ఫాస్టర్ ఇర్పా యేసుబాబు ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ప్రోగ్రాం దేవునికి మహిమకరముగా జరిగింది ఈ సందర్భంగా ఫాస్టర్ యేసుబాబు యేసుక్రీస్తు మృత్యువు జయించి పునర్జన్మ చేసినందుకు జరుపుకుంటారు ఇది క్రిస్టియన్ లకు చాలా ముఖ్యమైన పండుగ మరణంపై విజయ మరియు కొత్త జీవితానికి ఇదిఒక గుర్తుగా ఉంటుంది ఈస్టర్ పండగ యేసుక్రీస్తు మరణం తరువాత మూడవ రోజున సమాధి నుండి లేచి మళ్ళీ జీవించడాన్ని జరుపుకుంటున్నారు అని ఫాస్టర్ సంభోదించారు ఈ కార్యక్రమంలో ఫాస్టర్ యిర్మీయా సువర్ణ రాజు సంగస్తులు తదితరులు పాల్గొన్నారు

## పరిశుభ్రతే ..ఆరోగ్యం .డాక్టర్ ఫిరోజ్ ఖాన్




పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో శనివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొని వైద్యశాల పరిసరలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా ఈబివేస్ట్ వ్యర్ధాలపై మున్సిపల్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని రోగులను పరీక్షించారు. అనంతరం స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్ధాలను నివారించి పర్యావరణాన్ని రక్షించాలని నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బందితోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరు ఆర్టీసీ డిపోలో స్వచ్ఛఆంధ్ర-స్వర్ణఆంధ్ర కార్యక్రమం.



పొన్నూరు ఏప్రిల్ 19 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ డిపోలో శనివారం స్వర్ణ ఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ టి. అజిత కుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారంలో జరుపుకొను స్వర్ణఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సిబ్బందికి వివరించారు. డిపో గ్యారేజీ లో ఉన్న ఈ వేస్ట్ వస్తువులను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా వాటిని ఒక చోట పెట్టి సంభదిత వారికి అప్పచెప్పాలని, ప్రతి రోజు పరిసరాలను శుభ్ర పరుచుకోవాలి అని, ప్రయాణీకులకు పరిశుభ్రత గల బస్సును అందించి సురక్షితమైన ప్రయాణం అందించాలని తెలియజేసినారు. అనంతరం గేట్ మీటింగ్ లో పాల్గొన్న 53 మంది సిబ్బందిచే స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేపించినారు.

## వికారాబాద్‌జిల్లాలో 17 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి - అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 19( జనం రిపోర్టర్)జిల్లా పోలీస్ శాఖలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్న 17 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు ( పి సి ఎస్ ) హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈ రోజు తమ కార్యాలయంలో నూతనంగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ



పదోన్నతి పొందిన అధికారులందరినీ పేరుపేరున అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం హెూదాలో మార్పు మాత్రమే కాదని, ఇది మరింత పెరిగిన బాధ్యత అని గుర్తుంచుకోవాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్‌గా విధి నిర్వహణలో మరింత అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీ మరియు వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగుతూ, వారి సమస్యల పట్ల మానవతా దృక్పథంతో స్పందించి, చట్ట పరిధిలో వారికి సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని ఎస్పీ నూతన హెడ్ కానిస్టేబుళ్లకు తెలిపినారు. శాంతి భద్రతల పరిరక్షణలో హెడ్ కానిస్టేబుళ్ల పాత్ర అత్యంత కీలకమని, నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, తద్వారా జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ నియమ నిబంధనలను, చట్టాలను గౌరవిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, తమ పరిధిలోని జూనియర్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు. పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమ నూతన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, వారికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు తమకు లభించిన గుర్తింపు పట్ల ఆనందం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మరింత ఉత్సాహంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి బాట భూభారతి చట్టం రైతుల చుట్టం




హసన్ పర్తి మండలం ఏప్రిల్ 19 జనం రిపోర్టర్:ఈరోజు హనుమకొండ జిల్లా ఖాజీపేట మండలం, మండికొండ ఆర్ఎన్ఆర్ గార్డెన్ లో భూభారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సులో భాగంగా ఈరోజు పెంబర్తి గ్రామ ఇందిరమ్మ ఇండ్లు బెస్మెట్ వరకు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు సూర రజిత, సూర స్వరూప 1 లక్ష చొప్పున,2 లక్షల చెక్కులువర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసినారుఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగళి వెంకటరాంనరసింహ రెడ్డి,జిల్లా హౌసింగ్ జిల్లా అధికారి ధరావత్ రవీందర్ నాయక్,డి ఇ సిద్దార్థ నాయక్, ఏఇ నరేందర్,ఇందిరమ్మ కమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమా రమేష్, తాళ్లపెల్లి గోపాల్, కోయ్యడ సునిల్,సౌరం సుధాకర్,పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత, కారోబార్ చాతల్ల సదానందం, మాజీ యూత్ అధ్యక్షులు సౌరం చరణ్,యాదగిరి పాల్గొన్నారు

## నగరాలు ఉపాధి కేంద్రాలని సంబరపడితే ఎలా?

కాలుష్య కొరల్లో ఎన్నో ప్రాంతాల ప్రజలు దుర్భర జీవితం గడపడం కనిపించడం లేదా ?

ఉపాధి అవకాశాలను,అభివృద్ధి ఆనవాళ్లను గ్రామ ఇతర పట్టణ ప్రాంతాలకు విస్తరించడమే పరిష్కారం

వడ్డేపల్లి మల్లేశం





కరీంనగర్,జనం రిపోర్టర్:కిక్కరిసిన జనాభాతో నగరాలు అత్యంత దయనీయ స్థితిలో కనీస అవసరాలను నెరవేర్చుకునే క్రమంలో మంచినీరు మరుగుదొడ్లు నివాసము ఉపాధి లేమితో అష్ట కష్టాలు పడుతున్న సంగతి తెలియదా? ఇదంతా పేదలు ఉన్నటువంటి ధనవంతమైన ప్రాంతాలుగా పట్టణాలను వర్ణిస్తే సరిపోతుందా? పట్టణ జనాభాను ఎప్పటికీ పెంచుకుంటూ పోయి అవకాశాలను అక్కడికే పరిమితం చేస్తే అసమానతలు అంతరాలు ప్రాంతాల మధ్యన కొనసాగి మరో ఉద్యమాలకు దారి తీయవా? గతంలో ప్రపంచంలోని అనేక ప్రాంతాలతో సహా భారతదేశంలో రాష్ట్రాలు విడిపోవడానికి ఆ రకమైనటువంటి వివక్షతే కారణం కదా !పె రుగుతున్న జనాభాను తట్టుకోవడానికి నిర్మిస్తున్న నిర్మాణాలు కూడా లోప భూష్టం కాగా వాగులు వంకలు సెలయేర్లు వంపులు మి ట్టలు, గుట్టలు ప్రణాళికకు దూరంగా నిర్మించబడుతూ ఉంటే వర్షాకాలంలో పట్టణాలు మునిగిపోయిన సంగతి మనకు తెలియదా? ఇంత జరిగినా కూడా పాలకులకు పెట్టుబడిదారులకు పట్టణాల మీద మోజున్న కొందరికి సోయి లేదు అంటే అంతకుమించినటువంటి కు సంస్కారం మరొకటి ఉండదు. నగరాలలోనే విషపూరితమైనటువంటి కాలుష్యాలను వెదజల్లే పరిశ్రమలను స్థాపించడం అక్కడికి సమీపంలోనే ప్రజా జీవితం కొట్టుమిట్టాడుతూ అనేక ఇబ్బందులకు గురి కావడం ప్రాంతాలు భాషలు అవకాశాలు వనరులు అభివృద్ధి అసమతుల్యత కారణంగా పోరాటాలు జరగడం లాంటివి మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. ఈ అన్ని సమస్యల పరిష్కారానికి గాను పట్టణాల్లోనే విద్య ఉద్యోగ అవకాశాలు ఐటి రంగము పరిశ్రమలు వైద్యరంగం విస్తరించే బదులు పట్టణ గ్రామ ప్రాంతాలకు అతీతంగా దేశం లేదా ఒక రాష్ట్రాన్ని యూనిటీగా తీసుకున్నప్పుడు ప్రాంతాలవారీగా కొన్ని కొన్ని అభివృద్ధి అవకాశాలను పరిమితం చేయడం వల్ల అన్ని ప్రాంతాల పురోగతికి అవకాశముంటుంది. అలాంటి సందర్భంలో ప్రజలు కూడా ఇతర ప్రాంతాలకు వలస పోవడానికి ఎగబాకే అవకాశం ఉండదు కదా ఇప్పటికీ అనేక గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు మెరుగుపడిన కారణంగా మంచి భవనాలతో పాటు ఆధునిక సౌకర్యాలతో గ్రామాలలో ప్రజలు జన రంజకంగా జీవిస్తున్న విషయాన్ని గమనించినప్పుడు ఈ స్పృహ పట్టణాలను నిర్మించే అటువంటి పాలకులకు పెద్దలకు లేకపోవడం సిగ్గుచేటు. ఒక రాష్ట్రం లేదా దేశ బడ్జెట్ను గమనించినప్పుడు పట్టణ ప్రాంతాలకు భారీగా ఖర్చు చేయడం గ్రామీణ ప్రాంతాలకు నామమాత్రం కేటాయించడం అనే విషయాలను గమనిస్తే అలాంటి సందర్భంలో కచ్చితంగా ఇలాగే బడ్జెట్ కేటాయింపులు జరిగినట్లయితే గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా పాలకులపైన ఎదురు తిరగక తప్పదు. ఇప్పటికీ కొన్ని రాష్ట్రాలలో ప్రాంతాలలో బలమైనటువంటి నాయకులు ఉన్న ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి చెందడం మిగతా శాసనసభ్యులు లేదా ఎంపీలు ఉన్న ప్రాంతాలలో నామమాత్రపు అభివృద్ధి కొనసాగడం అనేది జరుగుతున్న నేపథ్యంలో ప్రాంతాలు విడిపోవడానికి జరుగుతున్నటువంటి ఉద్యమాలు పోరాటాలు ప్రపంచ చరిత్రలో మనం నిత్యం గమనిస్తున్నదే కదా! అలాంటప్పుడు అన్ని ప్రాంతాలకు కూడా సమాన అవకాశాలు కల్పించే విధంగా వనరులు అవకాశాలు అభివృద్ధి మూలాలు ప్రాంతాలవారీగా కేటాయించి అన్ని ప్రాంతాల ప్రజలు యువత నిరుద్యోగులు ఉపాధి పొందడానికి తగిన అవకాశాలను కల్పించవలసిన అవసరం ప్రస్తుతం పాలకుల పైన ఉన్నది.

### ప్రపంచవ్యాప్తంగా కొన్ని గణాంకాలు పరిశీలిస్తే

కొన్ని దేశాలలోని ప్రధాన పట్టణాల జనాభా 1950 నుండి ఏ రకంగా పెరిగిందో అర్థం చేసుకుంటే రాబోయే ప్రమాదానికి సంకేతంగా ఉప్పెనకు సూచనగా ప్రకృతి సంక్షోభాలకు మూలంగా పట్టణ ప్రాంతాలను గుర్తించవలసి ఉంటుంది.ఇప్పటికే అనేక రకాలైనటువంటి పరిశ్రమలతో విస్తరించినటువంటి ప్రాంతాలు జనావాసాలకు చేరువలో ఉన్న కారణంగా లక్షలాదిమంది చనిపోవడం ప్రమాదాలు జరిగినప్పుడు వారి కుటుంబాలు వీధిపాలు కావడం ఉపాధిని కోల్పోవడం ఉనికి లేకుండానే పోయిన సందర్భాలను గమనించినప్పుడు ఇప్పటికైనా పాలకులకు ఆయా దేశాల్లోని పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలనేటువంటి ఆలోచన రాకపోతే భవిష్యత్తు అంధకారమే. అదే దురాలోచన పాలకులను వారి పీఠాలను కదిలిస్తుందని తెలుసుకోవడం చాలా అవసరం. ఈ వివక్ష కారణంగా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు సన్నగిల్లిపోయి అనివార్యమైతే కుటుంబాన్ని గాలికి వదిలి పట్టణ ప్రాంతాలకు వలస పోయి నికృష్ట జీవితం గడుపుతున్నటువంటి లక్షలాది కుటుంబాలను గమనించినప్పుడు వాళ్ళ పిల్లలకు విద్య వైద్య అవకాశాలను తీర్చుకోలేక ఎంత దిక్కుమాలిన జీవితం బతుకుతున్నారో అర్థం చేసుకుని ఇ ప్పటికైనా పట్టణ జనాభాను పెంచకూడదు పల్లెటూర్లే ముద్దు అనే సోయి ఇప్పటికి ప్రపంచ మేధావులకు పాలకులకు ఐక్యరాజ్యసమితికి రాకపోవడం సిగ్గుచేటు. ఈ అంశం పైన ఏ దేశానికి ఆదేశం తన నిర్ణయాన్ని ప్రకటించుకోవడం ద్వారా గుణాత్మకమైన అభివృద్ధి కోసం మానవీయ కోణంలో ఆలోచించడం చాలా అవసరమని నొక్కి చెప్పవలసివుంది. భౌతికవస్తులు చాలీచాలకుండా ఉన్న కారణంగా నగర జీవితం దుర్భరమవుతున్న నేపథ్యంలో ఈ గణాంకాలను ఒక్కసారి పరిశీలిద్దాం ఆయా దేశాల్లోని పాలకులు గ్రామీణ ప్రాంతాలను పట్టించుకునే క్రమంలో సోయి తెచ్చుకోవాలని ఆకాంక్షిద్దాం. 1950 ప్రాంతంలో ఢిల్లీ జనాభా 13.7 లక్షలు ఉంటే 2024 నాటికి 3 కోట్లకు మించిపోయింది. ముంబై కూడా 1950లో 30.9,ల. జనాభా ఉంటే 2024 నాటికి రెండు కోట్లకు పైగా పెరిగినట్లు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రాన్స్ దేశపు రాజధాని పారిస్ జనాభా గత ఏడున్నర దశాబ్దాలలో 62.8 లక్షల నుండి ఒకటి పాయింట్ ఒకటి మూడు కోట్లకు చేరుకోవడం జపాన్ రాజధాని టోక్యో నగర జనాభా 1950లో ఒకటి పాయింట్ ఒకటి రెండు కోట్ల నుండి 2024 నాటికి 3.70 కోట్లకు ఇగబాకడాన్ని ఎలా చూడాలి అలాగే దాకా జనాభా కూడా ఏడున్నర దశాబ్దాలలో 3.35 లక్షల నుంచి 2.46 కోట్లకు చేరుకోవడం అంటే అభివృద్ధిని పట్టణాలలో కేంద్రీకరించడం వల్లనే కదా ఈ అపోహ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రావడం వల్ల కూడా అసమ సమాజం అసమ అభివృద్ధి ఏర్పడ్డాన్ని మనం సీరియస్ గా పరిగణించవలసిన అవసరం ఉంది. .అమెరికా రాజధాని న్యూయార్క్ నగర జనాభా కూడా 1.23 కోట్ల నుండి 1. 9 1కోట్లకు పెరిగిపోయి గ్రామీణ ప్రాంతాలను వెక్కిరిస్తుంటే ఈ వివక్షత పైన యుద్ధం చేయడానికి గ్రామీణ ప్రాంతాలు కూడా సన్నద్ధమవుతున్న సన్నివేశాన్ని గమనించవలసిన అవసరం ఉంటుంది .ఇప్పటికైనా జరిగిన పొరపాట్లను సవరించి ప్రపంచంలోని ఆయా నగరాలు పట్టణ జనాభాను తీవ్రంగా తగ్గించడానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాలకు తిరిగి వెళ్లే విధంగా కృషి చేయడానికి గ్రామీణ ప్రాంతాలలోనే అభివృద్ధి సంస్థలను నిర్మించడానికి పూనుకున్నట్లయితే విస్తృతమైన స్థాయిలో భూమి ఇతర మౌలిక వసతులు లభిస్తాయి. దానివల్ల పెట్టుబడిదారులకు కూడా ఎక్కువ ఖర్చు కాకుండా అభివృద్ధిని చట్టబద్ధం చేయడానికి అవకాశం ఉంటుంది తద్వారా సంపదను సృష్టించవచ్చు తిరిగి ఆ సంపదను ప్రజలందరికీ పంచడానికి ఎంతో అవకాశం ఉంటుంది. ఆ రకమైన కృషి ఇప్పటినుండి ఒక 10 ఏళ్లలో జరపాల్సినటువంటి అవసరం ఉంది ఒకవేళ పాలకులు ఇదే మూర?త్వంతో కొనసాగినట్లయితే పరిస్థితులు ఎలా ఉంటాయి అనేదానికి %బఆశీ% జనాభా సంబంధించి సామాజిక సంబంధాల విభాగం ఇటీవల వెలువరించిన ఒక పట్టిక ఆశ్చర్యానికి గురి చేయక తప్పదు. పట్టణాల అభివృద్ధిని ఇలా కొనసాగించడానికి పాలకులు పూనుకుంటే,ఈ దుష్పరిణామాలపైన ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఉక్కు పాదం మోపకుంటే, గ్రామీణ ప్రాంత ప్రజలు చె తి రుగుబాటు చేయకుండా ఉంటే, పాలకులు ఇదే పట్టణాల భ్రమలోనే మునిగిపోతే 2035 నాటికి ప్రపంచంలోనే ఈ కింద దేశాలలో జనాభా ఎంత స్థాయికి పెరుగుతుందో వేసిన అంచనా ఆలోచిస్తేనే భయంకర%శీ% గా ఉంటుంది.. వచ్చే పదేళ్లలో ఢిల్లీ జనాభా 4.33 కోట్లకు, టోక్యో జనాభా 3.60 కోట్లకు, దాకా జనాభా 3.12 కోట్లకు, ముంబై జనాభా 2.73 కోట్లకు, లాగోస్ జనాభా 2.44 కోట్లకు, న్యూయార్క్ జనాభా 2.08 కోట్ల కు ఇస్తాంబుల్ జనాభా 1.7 9 కోట్లకు,పారిస్ జనాభా 1.20 కోట్లకు చేరుతుందని ఐక్యరాజ్యసమితి ఆర్థిక సామాజిక సంబంధాల విభాగము ప్రకటించిన గణాంకాల ద్వారా తెలుస్తున్నది.ప్రపంచంలోని ఇతర దేశాలను పక్కన పెడదాం భారతదేశం గ్రామీణ ప్రాధాన్యత కలిగినటువంటి గ్రామీణ ప్రాంతాలలో భూమి ఇతర సౌకర్యాలు వ్యవసాయం లాంటి అనేక అంశాలున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు కేంద్రంగా అభివృద్ధి ఫలాలను అందించడానికి ప్రభుత్వాలు కొత్త చర్యలను విప్లవాత్మక మార్పులను చేపట్టవలసినటువంటి అవసరం ఉంది. అ నిర్ణయం తీసుకోకపోతే రానున్న కాలంలో మొత్తం విషపూరితమై ప్రమాదగంటికలు మోగే అవకాశం ఉంటుందని ఇప్పుడున్న పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. ప్రకృతి లో జరిగే ఉత్పాతాలు ఏ స్థాయిలో ఉన్నాయో మనం అనేక సందర్భాలలో చూసి ఉన్నాం. ఇప్పటికైనా మన ప్రణాళికను, ఆచరణను, వ్యూహాలను గ్రామీణ ప్రాంతాలకు మధ్యతరగతి పట్టణాలకు విస్తరింప చేయడం ద్వారా సమ అభివృద్ధి సాధ్యమవుతుంది. అంతేకాకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడం నగరాల మీద ఒత్తిడి పడకుండా ఉండడం తద్వారా ప్రజా జీవితం సుభిక్షంగా జరిగే అవకాశం ఉంటుందని తెలుసుకోవడం అవసరం.

## గ్రామ సీతంపేటలో చలివేంద్రం ఏర్పాటు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం సీతంపేటలో ఈరోజు జన వికాస మరియు దాతల సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది చలివేంద్రం దాతగా ఎండి సలీమా తన భర్త ఎండి యాకూబ్ ఆలీ జ్ఞాపకార్థంగా గ్రామంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి హరిత హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వారు సీతంపేట గ్రామంలో పలు కార్యక్రమాలు చేస్తూ దాతలను కలిసి వేసవికాలంలో గ్రామస్తులకు గాని, ప్రయాణికులకు గాని, చల్లని మంచినీళ్లు త్రాగించాలనే ఉద్దేశంతో దాతలను మోటివేషన్ చేసి దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా బాగుందన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన ఎండి సలీమాను అభినందించారు అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరు తాత గుణాన్ని చాటుకోవాలని మానవసేవే మాధవసేవ 10 మందికి సేవ చేసినప్పుడు దేవుడు మన కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేస్తాడని కనుక ప్రతి ఒక్కరం ఏదో రకంగా సమాజానికి చేసే విధంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస మండల కోఆర్డినేటర్లు అలువాల శోభ, పుల్ల పద్మ, గుర్ర మహేశ్వరి, ఆశా వర్కర్లు నదునూరి రజిత, మంత్రి రమ, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, ఆదిరెడ్డి, గ్రామ కారోబార్ రవీందర్, గిన్నారపు రవి, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి గార్డెన్లలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలి....




రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:ఏప్రిల్ 19. సింగరేణిలో గార్డెన్ తోటమాలి కార్మికుల కు ఎండల తీవ్రత వల్ల ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంలో పని వేళలు మార్చాలని, కోరుతూ ఆర్జీ 1 జీ యం లలిత్ కుమార్ కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.జి ఎం వెంటనే స్పందించి అక్కడే ఉన్న ఫారెస్ట్ డీ జీ ఎం కర్ణ కి సోమవారం నుండి పని వేళలు మార్చాలని ఆర్డర్ పాస్ చేయడం జరిగింది.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్, ఈదునూరి రామకృష్ణ లో ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కరింలో జాప్యం తగదు

-పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య







కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్) :రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్ లో ఘనంగా జరిగింది. అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదనిఅన్నారు.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికిజర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు,ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కె సలీమా మమాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.నూతన కార్యవర్గం ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక్కైంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్(జెమినీ నాగరాజు),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ),కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త),ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మాచారి (తెలుగు ప్రభ),సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ),కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ),కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వరరావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం తదితరులు ఎన్నికయ్యారు.

# బిఆర్ఎస్ సిగ్గుమాలిన చర్యలను ఖండిస్తున్నాము...

## అంతర్గామ్ మండల కేంద్రంలో జరిగిన పత్రికవిలేకరుల సమావేశం...

## మాజీ ఎం పిపి ఉరిమెట్ల రాజలింగం....



రామగుండం:జనం రిపోర్టర్ :రామగుండం:ఏప్రిల్ 19. పార్టీశ్రేణులతో కలిసి మాజీ ఎంపిపి జిల్లా కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతు.. ఉమ్మడి రామగుండం మండలంలోని నీళ్ల లేక నోల్లు తెరిచిన బీడు భూములను చూసి చలించిన ప్రస్తుత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కుటుంబసమేతముగా ప్రజలతో, రైతులతో కలసి మురుమూర్ నుండి పెద్దపల్లి వరకు పాదయాత్ర చేసి అప్పటి కె సి ఆర్ సర్కారు మెడలు వంచి మురుమూర్, కుక్కలగూడూరు ఎత్తిపోతల పథకాలను సాధించుకోవడం జరిగినది.దానిని హడావుడిగా 2018 ఎన్నికల ముందు శంకుస్థాపన చేసి గాలికి వదలడం జరిగినది.ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో సానుభూతితో గెలిచిన నీవు కనీసం కాలువనిర్మాణంలో ముంపుకు గురిఅయిన రెండు ఎకరాల భూమికి నష్టపరిహారం ఇప్పించలేక పోయావు, ఇప్పుడు రైతులకు నీళ్లు బిఆర్ఎస్ పార్టీ వల్లనే



వచ్చినాయి,పంటలు పండటానికి కారణం మేమే అని సిగ్గుమాలిన రాజకీయాలను ఖండిస్తున్నామన్నారు.మీకు దమ్ము,ధైర్యం ఉంటే రైతుల పొలాల వద్దకు,వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెల్లాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సంబంధిత ఇరిగేషన్,విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసి తొమ్మిది రోజుల్లో సబ్ స్టేషన్ నిర్మాణం చేయించి, నిర్మాణ సంస్థకు రావల్సిన బకాయిలను విడుదల చేయించి, ట్రయల్ రన్ ద్వార అన్నదాతలను ఆదుకుని యాసంగి పంట పండించిన ఘణత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు.ఇదే సమావేశంలో పాల్గొన్న మడ్డి తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. మీరు మీ చరిత్ర ఏదో ప్రజలకు తెలుసునని మీరు ప్రజల్లో తిరుగలేరు అని అన్నారు.ఈ సమావేశంలో మాజీవైస్ ఎంపిపి ఆవుల గోపాల్, మాజీ సర్పంచులు సంకటి సుధాకర్, తమ్మనవేణి కొమురెల్లి,గుంట లక్ష్మయ్య , డీసీసీ జిఇఎన్ ఎస్ ఇ ఎస్ పూదరి సత్యనారాయణ గౌడ్, జాల లింగయ్య, గజ్జల నాగరాజు, గౌర్రె చందు, ఒల్లెపు స్వామి,బాపట్ల రాములు బరుపటి శ్రనివాస్, బోడకుఅంట సంతోష్, కంపెల్లి సంతోష్, పెసరు సురేష్, మేడి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే చిత్ర పటానికి పలాభిషేకం చేసిన నాయకులు



చొప్పదండి,(జనం రిపోర్టర్) :చొప్పదండి మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్డిఎఫ్ %ఢ% డి ఎమ్ ఎఫ్ టి నిధుల ద్వారా 1.50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో నుండి చొప్పదండి పట్టణానికి 1 కోటి రూపాయల నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్,నాయకులు ముద్దం తిరుపతి,గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు,గుంటి స్వరూప,పెద్ది రాజేందర్,తోడేటి డేవిడ్, కనుమల్ల రాజశేఖర్,నూనె చందు, తదితరులు పాల్గొన్నారు .

# సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన.....

## రామగుండం నగరం 46వ డివిజన్ లో రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 19. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరం 46వ.డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పి.ఎల్లయ్య, లక్ష్మి ఇంట్లో కలెక్టర్ తో కలిసి,మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించామని, బీసీ కుల గణన చేసి వారికి రాజ్యాధికారం అందాలని 42% రిజర్వేషన్ కల్పించామని అన్నారు.దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం.....

## ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు...

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 19. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మారం మండలంలోని నంది మేడారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా




ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించి అమలులోకి తీసుకొని వచ్చారని అన్నారు. భూ భారతి చట్టంలో అంశాలను రైతులకు చేర వేయాలనే ఉద్దేశంతో మండల కేంద్రాలలో అవగాహన సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. సామాన్య ప్రజలకు మేలు జరిగే విధంగా భూ భారతి చట్టం తయారు చేయడం జరిగిందని అన్నారు. గతంలో ధరణి కారణంగా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా సాదా బైనామా కొనుగోలు చేసిన భూములకు సమస్యలు వచ్చాయని, ఎటువంటి సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం గ్రామంలో ప్రతి సంవత్సరం సవరించిన భూ రికార్డులను ఎప్పటికప్పుడు హక్కు దారుల వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. భూ హక్కులు ప్రజలకు అందే విధంగా ఈ చట్టం ప్రవేశం పెట్టామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. అనంతరం ధర్మారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారుల పులిపాక మల్లమ్మ కి లక్ష రూపాయలు చెక్కును ప్రభుత్వ విప్, కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్ వకీల్ , రైతులు, వివిధ వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం




హసన్పర్తి మండలం (జనం రిపోర్టర్) :హసన్పర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్ పి హెచ్ఎస్ గర్ల్స్ ప్రభుత్వ పాఠశాలని సందర్శించి బడి ప్రాంగణాన్ని పరిశీలన చేసిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అనంతరం బడి బాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నంశెట్టి సుమాదేవి మాట్లాడుతు చూడగానే ఆహ్లాదకరమైన వాతావరణం నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందాన్ని కలిగి ఉండి ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఉన్న అపోహాలను పటాపంచలు చేస్తుంది పాఠశాల అని హసన్పర్తి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పథకం పీఎంశ్రీ కి ఎంపికై తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతుంది హసన్పర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల 100% ఉత్తీర్ణతతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తరగతి గ్రంథాలయాలతో పాటు అత్యాధునికమైన అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబొరేటరీ ఇంటరాక్టు ప్లాట్ ప్యానల్స్ తో బోధన ప్రతి విద్యార్థి మొబైల్ ట్యాబ్ ను ఉపయోగించడం ద్వారా విద్యను అర్జించడం ఇన్ని ఆధునిక సౌకర్యాలు ఏ పాఠశాలలో ఉండవు అని విశాలమైన పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెల్ఫ్ డిఫెన్స్ అనేక క్రీడలలో తర్ఫీదుతో విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా జాతీయ స్థాయి క్రీడా రంగంలో కూడా రాణించడం జరుగుతుందని విద్యార్థులచే నిర్వహించబడుతున్న కిచెన్ గార్డెన్ విశాలమైన తరగతులు వివిధ స్కాలర్షిప్ల కోసం కోచింగ్ అన్ని రకాల సౌకర్యాలతో హసన్పర్తి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలఆదర్శంగానిలుస్తుందనివారు మాట్లాడుతు విద్యార్థుల బంగారు భవిష్యత్ క్కె పిఎం శ్రీ పాఠశాలలో చదవుకోవాలని వారు కోరారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ ను కలిసిన ఈదునూరి శంకర్...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం: ఎప్రిల్19.జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ని గోదావరిఖని ఎన్టిపిసి జ్యోతిభవన్ వచ్చిన సందర్భంగా, శనివారంజాతీయ యువజన అవార్డు గ్రహీత, తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు, పలు స్వచ్ఛంద యువజన సంఘాల బాధ్యులు దళితరత్న, ఈదునూరి శంకర్ కలిసి ఎస్సీ యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కోరారు. అనంతరం ఆత్మీయంగా సన్మానించారు.

# 35 ఏళ్ల నిర్లక్ష్యాన్ని చీల్చిన వంశీకృష్ణ.... రూ.140 కోట్లు పెన్షన్ ఫండ్ ను సాధించారు....!



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 19. సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం గత మూడు దశాబ్దాలుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కేంద్ర మంత్రిగా పనిచేసిన కాకా వెంకటస్వామి ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ, ఆ తరువాత ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెరగలేదు. కార్మికుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాలక వ్యవస్థల వ్యతిరేకంగా, యువ పార్లమెంటేరియన్ వంశీకృష్ణ ధైర్యంగా రంగంలోకి దిగారు.ప్రతి మెట్టులో పోరాటం%౹% ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ వంశీకృష్ణ కేంద్ర మంత్రులను, సింగరేణి అధికారులను కలసి, వారిని ఒత్తిడి చేశారు. పార్లమెంట్‌లో గళమెత్తారు. వినతిపత్రాలు సమర్పించారు. ఈ నిరంతర పోరాట ఫలితంగా ఇప్పుడే సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రతీ టన్నుపై రూ.20 పెన్షన్ ఫండ్‌కి కేటాయించేందుకు అంగీకరించింది. దీని ద్వారా రూ.140 కోట్ల భారీ నిధి పెన్షన్ ఫండ్‌కి చేరుతుంది..!ఈ విజయాన్ని గౌరవిస్తూ, ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు ఓ స్పష్టమైన సందేశం ఇచ్చారు..ఇది ఆరంభం మాత్రమే. నా లక్ష్యం ప్రతి కార్మికుడికి నెలకు ?10,000 పెన్షన్ అందే వరకు పోరాటం ఆగదు. ఈ ఉద్యమం ఇక ఒక్క వ్యక్తిదేగా కాదు, ఇది లక్షల మంది కార్మికుల ఆకాంక్ష.సింగరేణి కార్మికుల పట్ల నిబద్ధతను ఈ విజయంతో మరోసారి నిరూపించుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి కార్మిక సంఘాలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.

# విజయ గణపతి, జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాల ఆవిష్కరణ




నందలూరు, ఏప్రిల్ 19, జనం రిపోర్టర్: మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రతిష్టింపబడిన విజయ గణపతి, జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు.పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోని బాలబాలికలకు చదువులలో మంచి విజయాలను ప్రసాదించాలని కోరుతూ విజయ గణపతిని, జ్ఞానానికి ప్రతీక అయిన జ్ఞాన సరస్వతి దేవిని ఇక్కడ నెలకొల్పారు.శిల్పి ఆనందచారి రాజేశ్వరి దంపతులు విజయ గణపతి విగ్రహాన్ని, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్ శ్రీదేవి దంపతులు జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రెండు విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి, ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, గంగనపల్లి వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రవిశంకర్ రెడ్డి, మస్తాన్, తులసీ స్వర్ణలత, గౌరీ, గీతా, రమణమ్మ, జీ.వి. ప్రసాదరావు, పాలేటి సుబ్బరాయుడు, ఆర్.వి. రమణమ్మ, గొంటుముక్కల వెంకటరమణ, పెంచలయ్య, షాకీర్ హుస్సేన్, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అభిషేకాలు నిర్వహించి, అనంతరం పూజలు చేశారు. అందరికీ ప్రసాదాలను పంచిపెట్టారు.

# విజయనగరం జిల్లా :కొత్తవలస



(జనం రిపోర్టర్) :సుంకరపాలెం, చెరువు అక్రమణ పై స్పందించిన ఆర్డీవో దాట్ల కీర్తి,చెరువు ఆక్రమించి రోడ్డు వేయడంపై విచారణకు ఆదేశం. విచారణ పూర్తయ్య వరకు తక్షణమే పనులు నిలుపుదల చేయాలంటూ ఆదేశాలు జారీ.ఈ నేపథ్యంలో జిల్లా ఆర్డీవో దాట్ల కీర్తి జరుగుతున్న అక్రమాలపై విచారణ చేసేందుకు కొత్తవలస తాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ సుంకరపాలెం గ్రామంలో నరసరాజు చెరువులో నిబంధనలకు విరుద్ధంగా నిధులతో రోడ్డు వేస్తున్నారని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని..సంబంధిత అధికారుల నుంచి కూడా వివరణ తీసుకొని నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఇందులో అధికారుల పాత్ర పైన కూడా విచారణ చేస్తున్నామని, ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు ఈ అంశంపై పూర్తి విచారణ చేసి, త్వరలోనే ప్రజలకు మీడియా ద్వారా తెలియపరుస్తాను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు

# ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేద్దాం మండలంలో అవగాహన ర్యాలీ




నందలూరు, (జనం రిపోర్టర్) :సమాజంలోన ప్లాస్టిక్ కవర్ల నిషేధించడం మనందరి బాధ్యత అని సర్పంచ్ మోడపోతుల సుభాషిని,ఎంపీడీవో రాధాకృష్ణం రాజు లు అన్నారు. శనివారం మండలం లోని నందలూరు గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా నందలూరు పంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడపోతుల సుభాషిని మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకూడదు అన్నారు. మానవాళి మనుగడ వినాశానికి ప్లాస్టిక్ ప్రధాన కారణం అవుతుందని ఇందుకోసం ప్లాస్టిక్ కవర్లు నిషేధించి గుడ్డ సంచులు వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సునీల్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఈఓ నాగయ్య, హైస్కూల్ హెడ్మాస్టర్ రౌఫ్ బాషా, మోడపోతుల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ డి నామినేషన్ పోస్టల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....




రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 19. గోదావరిఖని టౌన్:- రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా పాస్టర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ కార్యక్రమంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి రామగుండం కార్పోరేషన్ మున్సిపల్ ఆఫీస్ వరకు మొదలైన జీసస్ ఫర్ రన్ యాత్రలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని జీసస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని సేవ నిరతిని త్యాగాన్ని



ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసస్ అని, రామగుండం నియోజక వర్గంలో విద్యార్థులకు మహిళలకు ఏవైనా ఆకతాయిల వల్ల ఇబ్బందులు ఎదురైతే నాకు గాని, పోలీసు వారికి గాని సమాచారం ఇవ్వమని అలాగే రామగుండం పట్టణ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ప్రజాసేవకే పని చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో యేసు సోదరులతో పాటు, పాస్టర్స్ ,కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నాలా శాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించిన మనాలి ఠాకూర్.....



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం: ఏప్రిల్ 19.రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, ప్రజాసేవ చేస్తూ గుర్తింపు తెచ్చుకున్న మనాలి ఠాకూర్ శనివారం పాలకుర్తి మండలానికి చెందిన కన్నాలా శాలపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలను కలిసి, వారితో ముచ్చటిస్తూ వారి సమస్యలు, అవసరాలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గ్రామస్తులతోను ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామ అభివృద్ధి, మహిళా



సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించారు. వారు పేర్కొంటూ, "గ్రామీణాభివృద్ధి మేలు జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, దీన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందు నిలుస్తుందని అన్నారు. గ్రామంలో గల ప్రాథమిక సదుపాయాల కొరత, మంచినీటి సమస్యలు, రోడ్లు మరియు రహదారి సదుపాయాల అభివృద్ధిపై కూడా గ్రామస్థులు వారికి వినతులు సమర్పించారు. వీటన్నింటిపై తగిన చర్యలు తీసుకునేందుకు వారు హామీ ఇచ్చారు.

## భూభారతి చట్టాన్ని చేసిన ప్రభుత్వానికి ఎల్లాపూర్ అన్ని రాజకీయ పార్టీల సంఘాల-అభినందనలు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని65 డివిజన్ ఎల్లాపూర్ అంబేద్కర్ సెంటర్ నుండి రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో అభినందన సభ సభను ఉద్దేశించి మోత లింగారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డితో పాటు ఉన్నటువంటి మంత్రులు గతంలో ధరణి పోర్టల్ ను రద్దుచేసిన ప్రభుత్వంఒక మంచి ఆలోచనతో ఈ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి భూములపై ఒక నమ్మకాన్ని తీసుకొచ్చినటువంటి రేవంత్ రెడ్డి ఈ చట్టాన్ని ఎల్లవేళలా ఉపయోగపడేటట్టు చూడాలి అలాగే చట్టం చేయాలి ఎందుకంటే రాష్ట్రంలో భూకబ్జాలు కాకుండా ఒకరి భూమి ఒకరికి ఎక్కకుండా మంచి ఆలోచనతో ఈ ప్రక్రియను కలెక్టర్,ఆర్డీవో ఎమ్మార్వోలకు బాధ్యతలు ఇవ్వడం జరిగింది వీరిలో ఎవరుఅధికారదుర్వినియోగానికి పాల్పడకూండ చూడాలి అదే సమయంలో రాష్ట్రంలో పేదవాళ్లకు ఈ భూభారతి ఒక వరమే అని చెప్పవచ్చు ఈ చట్టంలో పొందుపరిచినట్టుగా అధికారులు అధికార దుర్వినియోగం పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలి ఎందుకంటే గతంలో చాలా అన్యాయాలు జరిగాయి గనుక ఇది అన్ని సామాజిక వర్గాలకు భూమిపై హక్కులు ఎలా ఉంటాయో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ సందర్భంగా మా గ్రామం నుండి ప్రభుత్వంలో ఉన్నటువంటి అధికారులతో పాటు ఇందుకు సహకరించిన ఎమ్మెల్యేలకు,మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో వెలిసొజు రమణాచారి, దేవన బోయిన కుమార్ స్వామి,దోమల శ్రీనివాస్, గోపనబోయిన రవీందర్,వెలిసొజు బుచ్చి రాములు, ఎర్ర విజయ్, గాజుల రాజు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ గౌస్ గారి ఆశయ సాధన కోసం పోరాడుతాం

వరంగల్ (జనం రిపోర్టర్) మాదన్నపేటలో ఘనంగా నాలుగో వర్ధంతి .ఎం సి పి ఐ (యు) అగ్రనేత , పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ గారి ఆశయ సాధన కోసం పోరాడుతామని ఎం సి పి ఐ ( యు) వరంగల్ జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు .నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో ఈ రోజున కామ్రేడ్ గౌస్ గారి నాలుగో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు .తొలుత గౌస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు .పీడిత తాడిత ప్రజల కోసం , సమ సమాజం ధ్యేయంగా , గౌస్ గారు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం శక్తివంతం లేకుండా కృషి చేశారన్నారు .దేశంలోని వా మపక్ష శక్తులు , సామాజిక శక్తులు ,ఐక్యం కానిదే ఈ దేశం దోపిడి నుండి విముక్తి కాదని బలంగా కోరుకున్నాడని ,అందులో భాగంగానే బిఎల్ఎఫ్ ను బలోపేతం చేయడం కోసం తుది శ్వాస వరకు గౌస్ గారు కృషి చేశారన్నారు .ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం ,గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య ,గుర్రం రవి ఆకుల రాజేందర్ , కందికొండ సాంబయ్య , కేశెట్టి సూరయ్య ,కేశెట్టి శ్రీను ,వక్కల రాజమౌళి , వైనాల పద్మ తదితరులు పాల్గొన్నారు .

## : ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్... ప్రత్యేక పూజలు చేసిన పార్టీ శ్రేణులు...



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 19. రామగుండం బి- పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు. సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే



పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటం గా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## సెంటినరీ బాపిస్ట్ చర్చి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ డీజే ర్యాలీ




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : ఈస్టర్ ఏసుక్రీస్తు పునరుత్థానం పండుగను పురస్కరించుకుని ఈ రోజు ఉదయం సెంటినరి బాప్టిస్ట్ చర్చి హసన్ పర్తి వారి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ అనే డీజే ర్యాలీనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ 66వ డివి జన్ అధ్యక్షులు కనిపర్తి కిరణ్ ఎరగట్టు చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి జెండా ఊపి ఈ రన్ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది హస న్ పర్తి నుండి సెంటినరి బాప్టిస్ట్ హన్మకొండ వరకు సాగెఈ ర్యాలీని హసన్ పర్తి బస్టాండ్ వద్ద ప్రారంభించడం జరిగింది ఈ ర్యాలీలో స్థానిక పాస్టర్ రెవ.యన్. జె జాన్సన్ మరియు స్థానిక సెంటినరి బాప్టిస్ట్ చర్చి హసన్ పర్తి స్టాండింగ్ కమిటీ సభ్యులు సంఘ ముఖ్య సలహాదారులు జన్ను సారయ్య,ఇమ్మ డి సుధాకర్, పాస్టర్ జన్ను సం తోష్, చర్చి ప్రెసిడెంట్ మేకల సదానందం,వైస్ ప్రెసిడెంట్ జన్ను చేరాలు,చర్చిసెక్రె టరీ జన్నుసదానందం, జాయింట్ సెక్రెటరీ మట్టెడ సురేందర్, ట్రెజర్ జూపాక నాగరాజు, కమిటీ సభ్యులు మేకల విలి యం,బిగుళ్ల ఇమ్మానుయేలు, మేకల రాజు,మేకల సిద్దార్థ,బోడ యుగంధర్, మేకలసుధా కర్,మేకల కరుణాకర్,మేకల సన్నీ, ఎర్రసందీప్,ఈసం పెల్లి నవీన్, రామంచ వినీత్,మేకల శ్రీకాంత్,జన్నుస్వ రాజ్, మేకల అనిత,మేకల మమత, వస్కుల రమ్య,ఆరపెల్లి మున్ని,ఇసం పెల్లి మాధవి, తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన.....

# -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....





రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 19. రామగుండం 46వ. డివిజన్ లో రేషన్ కార్డు లబ్ధిదారు నివాసంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరం 46వ.డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పాతపెల్లి ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పాతపెల్లి ఎల్లయ్య, లక్ష్మి ఇంట్లో కలెక్టర్ తో కలిసి మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించామని, బీసీ కుల గణన చేసి వారికి రాజ్యాధికారం అందాలని 42% రిజర్వేషన్ కల్పించామని అన్నారు. దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'మోదీకి దాసోహమైంది మీరు కాదా?'



హైదరాబాద్: దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్నది మీరంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నదని ఆరోపించారు. 'రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న మీరు.. అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన మీరు.. మీ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోదీకి దాసోహమయ్యారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసింది. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన మీరు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్, పదేళ్లలో మోదీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదం. కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీ కి ఊడిగం చేసిది నిజం కాదా?, బీజేపీకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారు.సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోంది. లోకల్ బాడీ ఎన్నికలో బీజేపీని గెలిపించేందుకే కేటీఆర్ తాపత్రయపడుతున్నారు' అని విమర్శించారు మహేష్ గౌడ్.

## బీఆర్ఎస్ బండారం బట్టబయలు: రాజాసింగ్



హైదరాబాద్: బీఆర్ఎస్ బండారం బయటపడిందని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఎంఐఎంను గెలిపించేందుకే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్‌కు బీఆర్ఎస్ పార్టీ దూరం ఉందని ఆరోపించారు. భాగ్యనగర్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయంటూ వ్యాఖ్యానించారు. ఈ మూడు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని రాజాసింగ్ ఆరోపణలు గుప్పించారు. భాగ్యనగర్‌లో బీఆర్ఎస్‌ను పాతరేస్తాం. మజ్లిస్‌ను గెలిపిస్తే మీ రాజకీయ భవిష్యత్తు ఖతమైనట్లేనంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఉద్దేశించి అన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకపోవడమంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లే.. అంతరాత్మ ప్రబోధానుసారం ఓటేయండి అంటూ రాజాసింగ్ చెప్పుకొచ్చారు. కాగా, హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను బాయ్‌కట్ చేస్తున్నామని.. ఓటింగ్‌కు దూరంగా ఉండాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారు. విప్ ధిక్కరిస్తే పార్టీ నుంచి బహిష్కరణ తప్పదని హెచ్చరించారు.

## బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందా? తగ్గిందా?.. కేటీఆర్ ఏమన్నారంటే



హైదరాబాద్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్‌దే విజయం అంటూ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందన్నారు. 17 నెలల కాలంలో బీఆర్ఎస్ గ్రాఫ్ బాగా పెరిగిందన్నారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను బాయ్‌కట్ చేస్తున్నామని.. ఓటింగ్‌కు దూరంగా ఉండాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లను కేటీఆర్ ఆదేశించారు. విప్ ధిక్కరిస్తే పార్టీ నుంచి బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. హెచ్‌సీయూ భూ కుంభకోణం వెనుక బీజేపీ ఎంపీ ఉన్నాడంటూ కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఒక్క రూపాయైనా తెచ్చారా? అంటూ ప్రశ్నించారు. హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతుంటే.. రేవంత్ ఒక్కమాట కూడా మాట్లాడటం లేదంటూ మండిపడ్డారు. కేసీఆర్ దీక్ష, పోరాటంతోనే తెలంగాణ వచ్చిందన్న.. కేటీఆర్.. బీఆర్ఎస్ సమర్థవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామంటూ కేటీఆర్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీయూ, హైడ్రా, మూసీ పేరుతో అరాచకాలు సృష్టిస్తోందని విమర్శలు గుప్పించారు. బీజేపీ ఎంపీలు కాంగ్రెస్‌ను ఒక్క మాట కూడా అనరని.. హెచ్‌సీయూ భూములపై ప్రధాని మోదీ ఎందుకు విచారణ జరిపించడం లేదంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

## ఏపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు హైడ్రా షాక్




హైదరాబాద్: ఏపీ మైలవరం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు హైడ్రా షాక్ తగిలింది. కొండాపూర్ పరిధిలో ప్రభుత్వ భూముల్లో ఆయన చేపట్టిన అక్రమ కట్టడాలను శనివారం ఉదయం అధికారులు కూల్చేశారు. కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టారు. కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయ సమీపంలోని సర్వే నెంబర్ 79లో 39 ఎకరాల స్థల వివాదంపై హైడ్రాకు ఫిర్యాదు అందింది. దీంతో భారీ పోలీసు బందోబస్తు అక్కడికి చేరుకున్న హైడ్రా.. వసంత కృష్ణ ప్రసాద్ కబ్జాల పర్వాన్ని గుర్తించింది. ఆ స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ తోపాటు భారీ షెడ్లను జేసీబీలతో తొలగించింది. కూల్చివేతలను అడ్డుకునేందుకు ఆయన కుటుంబ సభ్యులు ప్రయత్నించగా.. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగించింది. ఈ క్రమంలో వసంత హౌస్ పేరుతో ఏర్పాటు చేసిన ఆఫీస్‌తో పాటు భారీ షెడ్లను తొలగించారు. హఫీజ్‌పేటలో రూ. 2000 కోట్ల విలువగల వివాదాస్పద భూమిలో ఆయన కబ్జా పెట్టినట్లు తేలింది. అలాగే.. మాదాపూర్‌లోని 20 ఎకరాల భూమిని వసంత గ్రూప్ రియల్ ఎస్టేట్ సంస్థ కబ్జా చేసినట్లు హైడ్రా గుర్తించింది. ఈ వ్యవహారంపై ఆయన అధికారికంగా స్పందించాల్సి ఉంది.

## అతి నెమ్మదిగా తిరుగుతోంది 50 వేల కోట్ల ఏళ్లు పడుతుందట

# విశ్వమూ భ్రమిస్తోంది



భ్రమణం జీవలక్షణం. భూమి తన చుట్టూ తాను తిరుగుతుంది గనుకే రాత్రింబవళ్లు ఏర్పడతాయి. జీవకోటి యాత్ర సజావుగా సాగుతుంది. ఆ మాటకొస్తే చంద్రుని వంటి ఉపగ్రహాలు మొదలుకుని గ్రహాలన్నీ తమ చుట్టూ తాము నిత్యం తిరుగుతూనే ఉంటాయన్నది తెలిసిందే. చివరికి సూర్యుడు కూడా ఇందుకు అతీతుడు కాదు. ఆ మాటకొస్తే పాలపుంత కూడా తనచుట్టూ తాను తిరుగుతూ ంటుంది. మరి విశ్వం? విశ్వానికి భ్రమణమనేది లేదన్నది ఇప్పటిదాకా నమ్ముతూ వచ్చిన సిద్ధాంతం. అది నిత్యమూ అన్ని దిశలకూ సమానంగా విస్తరిస్తూ ఉంటుందన్నది సైంటిస్టుల భావన. కనుక విశ్వం తనచుట్టూ తాను తిరగదని సూత్రీకరించారు. కానీ అది నిజం కాదంటోంది తాజా పరిశోధన ఒకటి. విశ్వం కూడా తనచుట్టూ తాను తిరుగుతుందని పేర్కొంది. అయితే అది అత్యంత నెమ్మదిగా జరుగుతోందట. ఎంత మెల్లిగా అంటే, విశ్వం ఒక భ్రమణం పూర్తి చేయడానికి ఏకంగా 50 వేల కోట్ల ఏళ్లుపడుతుందని ఆ పరిశోధన తేల్చింది! దాని అధ్యయన వివరాలను రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురించారు.

### 'హబుల్'ముడి వీడినట్టే!

తాజా పరిశోధనకు హవాయి యూనివర్సిటీలోని ఆస్ట్రానమీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రొఫెసర్ ఇస్ట్‌వాన్ జపుదీ సారథ్యం వహించారు. అంతరిక్ష శాస్త్రానికి సంబంధించి ఇప్పటిదాకా అతి పెద్ద ప్రహేళికల్లో ఒకటిగా మిగిలిపోయిన 'హబుల్ టెన్షన్'ను పరిష్కరించేందుకు కూడా ఇది దోహదపడుతుందని సైంటిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే విశ్వం తనచుట్టూ తాను తిరగడం లేదంటూ ఇప్పటిదాకా విశ్వసిస్తూ రావడం తెలిసిందే. విశ్వ విస్తరణ వేగానికి సంబంధించిన రెండు పరస్పర విరుద్ధ సమీకరణాలను వివరించడంలో ఈ సిద్ధాంతం విఫలమవుతోంది. వాటిలో ఒకటి సుదూరాల్లోని సూపర్‌నోవాలు, నక్షత్ర మండలాల దూరాల ఆధారంగా రూపొందించినది. మరొకటి దాదాపు 1,300 ఏళ్ల కింద విశ్వం ఆవిర్భవించిన నాటి కాస్మిక్ రేడియేషన్ నేపథ్యం ఆధారంగా సూత్రీకరించినది. రెండింట్లో ప్రతిపాదించిన విశ్వ విస్తరణ రేటులో తేడా ఉంది. దీన్ని అంతరిక్ష శాస్త్ర పరిభాషలో 'హబుల్ టెన్షన్'గా పిలుస్తారు. జపుదీ బృందం అభివృద్ధి చేసిన గణిత సిద్ధాంతం ఈ సమస్యకు పరిష్కారం చూపడం విశేషం! అందులో భాగంగా విశ్వ విస్తరణ సిద్ధాంతానికి కొద్దిపాటి భ్రమణ సూత్రాన్ని జోడించారు. తద్వారా రెండు సమీకరణాలూ సరైనవేనని తేలినట్టు సైంటిస్టులు వివరించారు. "ప్రతిదీ విధిగా తనచుట్టూ తాను తిరుగుతుందన్న గ్రీకు తత్వవేత్త హెరాక్లిటస్ సూత్రాన్ని నమ్మి రంగంలోకి దిగాం. ఇంతవరకూ వచ్చాం. విశ్వం ఒక భ్రమణానికి 500 బిలియన్ ఏళ్లు తీసుకుంటుందన్న మా సూత్రీకరణ చాలా హేతుబద్ధంగా ఉంది. పైగా ప్రస్తుత భౌతికశాస్త్ర సూత్రాలు వేటినీ ఉల్లంఘించడం లేదు. కనుక రెట్టించిన ఉత్సాహంతో తర్వాతి దశకు పరిశోధనకు సిద్ధమవుతున్నాం. విశ్వభ్రమణ సిద్ధాంతాన్ని మరింతగా పరిశోధించేందుకు సమగ్ర కంప్యూటర్ సిమ్యులేషన్ ప్రయోగాలు చేపట్టనున్నాం"అని జపుదీ వివరించారు. ఈ సిద్ధాంతం పూర్తిస్థాయిలో నిరూపణ అయితే విశ్వం తాలూకు మన అవగాహన మరింత విస్తరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు.

# కత్తులతోనే పొత్తు పొడుపు!




అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది వ్యవధి ఉండగానే తమిళనాడులో ప్రత్యర్థి పార్టీల మధ్య చిట పటలు మొదలైపోయాయి. ఈసారి ఎలాగైనా నిలదొక్కుకుని పార్టీ జెండా రెపరెపలాడించాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉన్నట్టు కనబడుతోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శల జోరుపెంచారు. స్టాలిన్ కూడా అంతే దీటుగా బదులిస్తున్నారు. రెండేళ్ల క్రితం తమను వీడివెళ్లిన అన్నా డీఎంకేతో బీజేపీ చెలిమిని ఖరారు చేసుకుంది. అందుకోసం అమిత్ షా చెన్నై రావటాన్ని చూస్తే రాబోయే పోరులో తమది కీలకమైన పాత్రని ఆ పార్టీ చెప్పదల్చుకున్నట్టు అర్థమవుతుంది. అయితే ఈ సాన్నిహిత్యం ఏమంత సజావుగా లేదని జరుగుతున్న పరిణామాలు చెబుతున్నాయి. కేవలం ఈ చెలిమి కోసం బీజేపీ అన్నామలైని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించి ఆ స్థానంలో నయనార్ నాగేంద్రన్‌ను నియ మించింది. అన్నామలై గత రెండేళ్లుగా డీఎంకే సర్కారుపైకి దూకుడుగా పోతున్నారు. నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆధిపత్య కులాల వోట్లు రాబట్టడంలో, యువతను సమీకరించటంలో ఆయన విజయం సాధించారు. సీట్లయితే రాలేదుగానీ... బీజేపీ వోటు శాతం 11.24 శాతా నికి చేరుకుంది. కానీ ఆ దూకుడు పొత్తు రాజకీయాల్లో చిచ్చు పెడుతుందన్న భయం బీజేపీ అధిష్ఠా నంలో వుంది. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం పళనిస్వామిపై అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. అవి వ్యక్తిగత స్థాయికి వెళ్లి పోయాయి. అందుకే ఎన్నికల వరకూ పొత్తు సజావుగా వుండాలంటే అన్నామలైని తప్పించటమే మంచిదని కేంద్ర నాయకత్వం భావించింది. నాగేంద్రన్ అన్నాడీఎంకే నుంచి వచ్చినవారే. జయ సర్కారులో పళని స్వామి, ఆయనా సహచరులు కూడా. 2016లో జయ మరణం తర్వాత నాగేంద్రన్ బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆ మాటెలావున్నా రెండు పార్టీలకూ ఇది ఇష్టం లేని పొత్తే. కొన్ని సీట్లయినా సాధించుకోగలిగితే ద్రవిడ కోటలో పాగా వేశామన్న అభిప్రాయం కలిగించ వచ్చని బీజేపీ ఆశిస్తోంది. అటు అన్నాడీఎంకే పరిస్థితీ ఏమంత బాగోలేదు. జయ మరణంతో అది అనాథగా మారింది. అంత ర్గత కీచులాటల మధ్య 2021 వరకూ ప్రభుత్వం మనుగడ సాగించినా తర్వాత అది మూడు ముక్క లైంది. పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకెకు అసెంబ్లీ ఎన్నికల్లో 66 స్థానాలొచ్చాయి. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. మొత్తం 39 స్థానాలనూ డీఎంకే కూటమి గెల్చుకుంది. అందుకే అటు బీజేపీకి, ఇటు అన్నాడీఎంకేకు ప్రస్తుత పొత్తు ప్రాణావసరమైంది. సమస్యేమంటే రెండు పార్టీల మధ్యా పొత్తు ఏర్పడినా, అది ఎన్డీయే కూటమిగా ఉంటుందని అమిత్ షా చెప్పినా ఈ చెలిమితో ఇరుపక్షాలూ ఇబ్బంది పడుతున్న వైనం కనబడుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే లేకుండానే తాము 11.24 శాతం వోట్లు రాబట్టుకోగలిగామని బీజేపీ ధీమాగా వుంది. కానీ ఆ పరిస్థితి అన్నాడీఎంకేలో లేదు. అధికారంలో పాలుపంచుకుంటామో, లేదో ఎన్నికల తర్వాతే చెబుతామని షా అంటే... ఎన్నికల్లో పోటీవరకే పొత్తులని పళనిస్వామి ప్రక టించారు. తమిళనాడు రాజకీయ ధోరణులు గమనిస్తే అక్కడ కూటమి ప్రభుత్వాలు ఎప్పుడూ లేవు. పొత్తులున్నా రాష్ట్ర మంత్రివర్గంలో ఏనాడూ జాతీయ పార్టీలకు చోటీయలేదు. ఇప్పుడు కూడా అదే కొనసాగుతుందనుకుంటే తప్ప తమిళ వోటర్లు కనికరించరని పళనిస్వామి, అమిత్ షాలు అనుకుని వుండొచ్చు. అయితే డీఎంకేపై విరుచుకుపడటానికి తగిన ఆయుధాలు లేకపోవటం ఎన్డీయే కూటమికున్న ప్రధాన సమస్య. కాశీకి ప్రత్యేక రైలు నడపటం, కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్, వీణ పెట్టడం ద్రవిడ రాజకీయ ప్రాబల్యంగల తమిళనాడును అంతగా ఆకర్షించినట్టు లేదు. స్టాలిన్ అమ్ములపొదిలో చాలా అస్త్రాలున్నాయి. ముఖ్యంగా ఆయన తమిళుల ఆత్మగౌరవంఅంశాన్ని ముందుకు తెచ్చారు. తమిళులు అనాగరికులని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యా నించటం, అనంతరం క్షమాపణ చెప్పటం ప్రస్తావిస్తున్నారు. బలవంతంగా హిందీ రుద్దాలని చూస్తు న్నారని ఆరోపిస్తున్నారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం నవీన్ పట్నాయక్‌కు సన్నిహి తుడైన తమిళ ఐఏఎస్ అధికారి వీకే పాండ్యన్‌పై బీజేపీ రేపిన దుమారాన్ని గుర్తుచేస్తున్నారు. ఒడిశా ప్రజలపై తమిళులు పెత్తనం ఎలా చేస్తారని ప్రశ్నించటాన్ని ఎత్తిచూపుతున్నారు. గత పదేళ్లలో తమిళ నాడుకు కేంద్ర నిధులు మూడు రెట్లు పెరిగినా కొందరికి ఏడవటం అలవాటైపోయిందన్న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలనూ ఆయన తనకు అనుకూలంగా మలుచుకున్నారు. తమ వంతు వాటా అడగటం తమ హక్కని, అందుకు ఏడవటం లేదా బానిసత్వం చేయటం చేతకాదని స్టాలిన్ జవాబి చ్చారు. 234 స్థానాలుగల అసెంబ్లీలో గత ఎన్నికల్లో డీఎంకే సొంతంగా 133, మిత్రులతో కలిసి 159 గెల్చుకుంది. 46 శాతం వోట్లు రాబట్టింది. ఇప్పటికైతే తమిళనాట సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు, ఆత్మగౌరవం ప్రధానాంశాలు. గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచటం, సుప్రీంకోర్టు ఆయన్ను మందలించటంతోపాటు వాటిని ఆమోదించినట్టుగా భావించాలని చెప్పటం స్టాలిన్‌కు మరింత శక్తినిచ్చింది. అవినీతి పెరిగిందని, వేలకోట్ల ప్రజాధనాన్ని డీఎంకే నేతలు దోచు కుంటున్నారని, శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని బీజేపీ చేస్తున్న ఆరోపణలు ప్రజల్ని ఎంతవరకూ కదలించగలవో చూడాలి. అంతకన్నా ముందు అసెంబ్లీ ఎన్నికలు జరిగే వచ్చే ఏప్రిల్‌నాటికైనా తమ పొత్తు విషయంలో ఆత్మవిశ్వాసాన్ని కనబర్చటం అవసరమని ఎన్డీయే గుర్తించాలి.

# శాంతి చర్చలకు మేధావులే బాట వేయాలి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు బేషరతుగా సిద్ధంగా ఉన్నామని మావోయిస్టు పార్టీ 2 ఏప్రిల్ 2025 పత్రికా ప్రకటన ద్వారా తెలియచేసింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత మావోయిస్టు పార్టీ తిరిగి శాంతి చర్చలకు ప్రతిపాదించింది. ఇప్పటికీ బలంగా ఉన్న చత్తీస్‌గఢ్, జార?ండ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో గత రెండు మూడేళ్ళుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన నక్సల్స్ ఏరివేత కార్యక్రమంలో వందల సంఖ్యలో తీవ్రవాదులు, సానుభూతిపరులు మరణిస్తున్న నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో ఈ చర్చలకు మావోయిస్టు పార్టీ తెరలేపిందని భావిస్తున్నారు.దచర్చల ప్రతిపాదనలు పంపిన మావోయిస్టు పార్టీ. చత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు, పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు కృషి చేయాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కోరింది. ఈ ప్రకటన నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి పీపుల్స్‌వార్, జనశక్తి పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఇరవై ఏళ్ల క్రితం జరిగిన చారిత్రాత్మక శాంతి చర్చల ప్రస్థానాన్ని మరోసారి సింహావలోకనం చేసుకోవాలి. విప్లవ ఉద్యమాల చరిత్రలో అత్యంత కీలక పరిణామంగా భావించే చారిత్రిక చర్చల ప్రక్రియ జరిగి దాదాపు 20 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ ఇరవై సంవత్సరాల అనంతరం దేశంలో ముఖ్యంగా ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం తగ్గిందా లేక పోలీస్ యంత్రాంగానిదే పైచేయి అయిందా అనే దానికి పలు విశ్లేషణలు జరిగాయి, జరుగుతూనే ఉన్నాయి. 2004 అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో అప్పటి పీపుల్స్‌వార్, జనశక్తి తీవ్రవాదులకు వైఎస్ఆర్ సిఎంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చల సమయంలోనే బీహార్‌లోని ఎంసిసి, ఆంధ్రప్రదేశ్‌లోని పీపుల్స్‌వార్‌లు విలీనమై మావోయిస్టు పార్టీగా అవతరించింది. అయితే, అప్పుడు పేరుకు ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఉన్నప్పటికీ ఈ చర్చలకు పీపుల్స్‌వార్‌ను ఒప్పించడంలో అప్పటి హోంశాఖ మంత్రి కుందూరు జానారెడ్డికే క్రెడిట్ దక్కుతుంది. ఈ చర్చల విషయంలో తటస్థులుగా భావించే ఎస్ఆర్ శంకరన్, పొత్తూరి వెంకటేశ్వర్ రావు, కన్నబీరన్‌లు కూడా కీలక పాత్ర వహించారు. చర్చల ఎజెండా, చర్చలకు వచ్చే పీపుల్స్‌వార్ ప్రతినిధులకు ప్రభుత్వం తరఫున కల్పించే భద్రత, చర్చల ఎజెండా, చర్చలలో ప్రభుత్వ ప్రతినిధులు, తీవ్రవాద పార్టీల ప్రతినిధులు, పౌరస్పందన వేదిక లాంటి తటస్థ ప్రతినిధులు కీలకపాత్ర వహించారు. చర్చల ప్రక్రియ సందర్భంగా మొదటి నుండి చివరి వరకు జరిగిన సంచలన పరిణామాలు, ఎన్నో ఆసక్తికరమైన అంశాలు, అంతర్గత విషయాలు, ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకై చేసిన ఎత్తులు, పైఎత్తులు, చర్చలు విఫలమవడానికి దారితీసిన పరిస్థితులు ఇలా ఎన్నో అంతర్గత, ఆసక్తికరమైన సంచలన విషయాలను అప్పటి స్థానిక పత్రికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ పత్రికలూ, వార్తా చానెళ్లు ప్రచురించాయి, ప్రసారం చేశాయి. ఈ చర్చలను ప్రస్తావిస్తూ ఇప్పటికీ పలువురు తమ వ్యాసాల ద్వారా తెలియచేస్తున్నారు. ఈ చర్చల ప్రక్రియలో ఎవరిది పైచేయి అయిందనేది పక్కకు పెడితే, పీపుల్స్‌వార్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య జరిగిన చర్చలు అనేవి చారిత్రాత్మకమే అని చెప్పవచ్చు. అప్పటి చర్చల్లో ప్రధాన ఎజెండాగా ఉన్న పోడు భూములపై గిరిజనులకు హక్కు కల్పించాలనేది ప్రధాన డిమాండ్‌గా ఉంది. ఈ చర్చలకు ముందుగా ప్రభుత్వం నియమించిన అధికార పక్షం కమిటీ, మధ్యవర్తుల కమిటీ, తీవ్రవాద పక్షాల అనుకూల కమిటీ, వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, భిన్నవర్గాలు, ధ్రువాలకు చెందిన వారితో ఎడతెగని చర్చలు నిర్వహించడం, వారి అభిప్రాయాలను మంత్రి ఎంతో ఓపికతో వినడం జరిగేది. ఈ క్రమంలో ఎంతో మంది ప్రముఖులను హోం మంత్రితో కలవడం జరిగేది. ఈ శాంతి చర్చలు కొనసాగడానికి అప్పటి హోం మంత్రి కుందూరు జానారెడ్డి కీలక పాత్ర వహించినప్పటికీ, పీస్ కమిటీ లేదా తటస్థుల కమిటీ సభ్యులుగా ఉన్న రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్, ప్రొ. హరగోపాల్, స్వర్గీయ పొత్తూరి వెంకటేశ్వర్ రావు తోపాటు తటస్థులుగా భావించే మరికొందరు అత్యంత క్రియాశీలపాత్ర వహించారు. ముఖ్యంగా పీపుల్స్‌వార్, జనశక్తి పార్టీలకు ఈ చర్చల పట్ల ప్రభుత్వానికి మధ్య ఒక అంగీకార వాతావరణం ఏర్పరిచారు. సరే, ఈ చర్చల వల్ల ఎవరిది పైచేయి అయిందనేది పక్కకు పెడితే, ఆదివాసులకు అటవీ హక్కుల చట్టం (ఆర్ఒఎఫ్ఆర్) చేయడంలో ప్రముఖ పాత్రపోషించింది. ముఖ్యంగా అప్పటి శాంతి చర్చల్లో తటస్థుల కమిటీ, ప్రభుత్వ ప్రతినిధుల కమిటీ, పీపుల్స్‌వార్, జనశక్తి ప్రతినిధుల కమిటీలు క్రియాశీల పాత్ర వహించాయి. 2004 అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లోని మానవ వనరుల సంస్థ (ఎంసిఆర్‌హెచ్ఆర్‌డి ఇన్‌స్టిట్యూషన్) లో జరిగిన ఈ శాంతి చర్చలపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి కలిగింది. దీనికి నిదర్శనం, ఈ చర్చల వివరాలను కవరేజీ చేయడానికి వచ్చిన జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలే ఉదాహరణ. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చర్చలపట్ల చొరవ చూపేందుకు అప్పటి హోం మంత్రి జానారెడ్డి మాదిరిగా నిస్వార్థ, నిష్కల్మష నాయకుడి అవసరం కేంద్ర ప్రభుత్వానికి అవసరం ఉంది. జానారెడ్డికి అప్పటి మంత్రి వర్గ సహచరులైన ధర్మాన ప్రసాదరావు, కోనేరు రంగారావు, డిఎస్. రెడ్యానాయక్‌లతో పాటు కేశవరావు, పాలడుగు వెంకట రావు, మర్రి శశిధర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకరించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా వీరికి పూర్తి స్వేచ్ఛ నిచ్చారు. వీరితోపాటు అటు మావోయిస్టులు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే తటస్థుల అవసరం కూడా ఉంది. దీనికి, దేశంలోని మేధావివర్గం తమకుతాముగా ఈ చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే, ఇటీవల హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశమైన కొందరు తటస్థ ప్రముఖులు ఒక కమిటీగా ఏర్పడి ప్రభుత్వ, నక్సలైట్ పార్టీల మధ్య చర్చలు జరపడానికి తాము చొరవ చూపుతామని ప్రకటించారు. అయితే, గతంలో రాష్ట్రస్థాయిలో చర్చలు జరిగాయి. ప్రస్తుతం దీనికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాల్సి ఉంది. ఇది సాధ్యమయితే ప్రస్తుత వామపక్ష తీవ్రవాద రాష్ట్రాల్లో శాంతీయుత పరిస్థితులు ఏర్పడి ఆయా రాష్ట్రాలు అభివృద్ధి బాటలో పయనించడానికి మార్గం సుగమవుతుంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రతిపాదిత ఏకపక్ష శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ నుండి కూడా గతంలో హైదరాబాద్‌లో ఉన్న గద్దర్, కల్యాణరావు, వరవరరావు లాంటి ప్రతినిధులు కూడా అవసరం ఉంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com